వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 21, ఆగష్టు 2025 16 పేజీలు





9వ పేజీలో...

## నానో యూరియాతో పర్యావరణ పరిరక్షణ

- రైతుల్లో చైతన్యం తీసుకరావాలి
- జిల్లా కలెక్టర్ షేక్



# మహాజాతరకు.. మహార్దశ

సి.ఎం, డిప్యూటి సి.ఎం లకు కృతజ్ఞతలు తెలిపిన సీతక్క

ముందస్తు శాశ్వత పనులుచేపట్టెందుకు ఈ నిధులు దోహదం

ఇప్పటికే మాస్టర్ ప్లాన్ రూపొందించిన ప్రముఖులు

## మేడారం జాతరకు రూ.150 కోట్లను విడుదలచేసిన ప్రభుత్వం

జనవరి 28 వ తేది నుంచి 31 వరకు మేడారం మహా జాతర

ప్రతి రెండు సంవత్సరాల ఒకసారి జరిగే మహా కుంభమేళ మేడారం సమ్మక్క సారక్క జాతర నిర్వహణకు మంత్రి సీతక్క ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేడారం జాతర మౌలిక సౌకర్యాలకు పెద్దపీట వేసింది. మునుపెన్నడు లేని విధంగా శాశ్వత నిర్మాణాలకు ప్రతిపాదనలు చేస్తూ మేడారం సమ్మక్క సారక్క జాతరకు తెలంగాణ ప్రభుత్వం రూ.150 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో రెండేళ్లకోసారి అత్యంత వైభవంగా సమ్మక్క సారక్క మహా జాతర జరగనున్న విషయం తెలిసిందే. ప్రతి జాతరకు ముందు నిర్వహణ కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయటం ఆనవాయితీగా వస్తుంది.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త

ఈసారి వచ్చే జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు మేడారంలో సమ్మక్క సారక్క మహా జాతర జరగనుంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ జాతర నిర్వహణ కోసం ప్రభుత్వం వివిధ శాఖలకు కలిపి రూ.150 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో మేడారం జాతర నిర్వహణకు ప్రతిపాదించిన అభివృద్ధి పనులను చేపడుతారు.



2 లో..

# ఉపాధ్యాయులు బోధన పద్ధతిని మార్చుకోవాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదజెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త : ఉపాధ్యాయులు బోధన పద్ధతిని మార్చు కొని విద్యార్థులకు మెరుగైన విద్య బోధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ నగరంలోని సుందరయ్య నగర్ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. సుందర య్య నగర్ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుల విద్యార్థుల ఎఫ్ ఆర్ సి హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల తెలుగు ఇంగ్లీష్ హిందీ భాషల పఠన సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించి, విద్యార్థులు సక్రమంగా



# ఉగ్ర గోదారి

మునుగుతున్న లోతట్టు ప్రాంతాలు

పేరూరు వద్ద 17 మీటర్లకు చేరిన గోదావరి

ప్రభాతవార్త వాజేడు

ఎగువ ప్రాంతం నుండి వరద ప్రవాహం ఎక్కువ కావడంతో గోదావరి ఉగ్రరూపం దాల్చింది. మండల వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాలు నీట మునగగా అధికారులు అప్రమత్తమై ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. పేరూరు వద్ద గోదావరి మొదటి ప్రమాద హెచ్చరికను దాటుకొని 17 మీటర్ల వద్ద పెరుగుతూ వస్తుంది. అంతరాష్ట్ర సరిహద్దు అయిన టేకుల గూడం వద్ద రాకపోకలకు అంతరాయం కలగగా వాహనాలు రాకుండా అధికారులు జాతీయ రహదారిపై బారికేడ్ల తో రాకపోకలు నిలిపివేశారు. మండల కేంద్రానికి వచ్చే గుమ్మడిదొడ్డి వాజేడు రహదారిపై కొంగాల కాజ్ వే పైకి నీళ్ళు చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బొమ్మనపల్లి వాగుపై కాజ్ వే పైకి నీరు చేరి ఏడజర్లపల్లి పూసూరు రాకపోకలు నిలిచి పోయాయి. ఆయా ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తమై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత పునరావస కేంద్రాలకు తరలించారు. గోదావరి బ్రిడ్జి వద్ద ఉగ్రరూపంలో ప్రవహిస్తుంది.

# యూరియా సరఫరాపై ఇబ్బందులు రాకుండా చూడాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

యూరియా సరఫరాపై రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం యూరియా సరఫరాపై క్యాంపు కార్యాలయం నుండి వ్యవసాయ, సహకార, సహకార సంఘాల సీఈఓలు, మార్క్ ఫెడ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..పంటలకు అవసరమైన యూరియా రైతులకు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసుల పంటలు ఒకేసారి సాగు చేయడం వల్ల యూరియా వినియోగం పెరిగినట్లు తెలిపారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించి రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రైవేటు డీలర్లు యూరియా కొనుగోలుకు ఇతర యూరియా తీసుకోవాలని లింకు పెట్టొద్దని పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ప్రతి రోజు ఎరువుల స్టాకు వివరాలు ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, అవసరాన్ని బట్టి నిల్వలున్న చోట నుండి తీసుకుని కొరత రాకుండా చూడాలని తెలిపారు. వ్యవసాయ అవసరాలకు కాకుండా ఇతర అవసరాలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను అధికారులు, టాస్క్ టీములు ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయిలో స్టాకు ఎంత ఉందో క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. మండలాల వారిగా పంటల సాగు ఎంత అయ్యింది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాకు ఎరువుల స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి అంశాలను ముందస్తుగా అంచనా వేసుకుని కొరత రాకుండా చూడాలన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేసేలా చూడాలని అన్నారు. టాస్క్ ఫోర్స్ బృందాలు ప్రైవేట్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని తనిఖీ చేయాలని, మన జిల్లా నుండి బయటికి ఎరువులు వెళ్లకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని తెలిపారు. వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గత రెండు నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన వ్యక్తుల వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలో అవకాశం ఉన్న ప్రత్యామ్నాయంగా నానో యూరియా ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, సహకార అధికారి వాలియానాయక్, మార్క్ ఫెడ్ డిఎం, సహకార సంఘాల సీఈఓలు, వ్యవసాయ శాఖ ఏఓలు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం వద్ద గోదావరి ఉగ్రరూపం మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

**అధికార యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..**

**-కాళేశ్వరంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

కాళేశ్వరం, ఆగష్టు 20, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం వద్ద గోదావరి నది నీటి మట్టం పెరుగుతుండడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం కాళేశ్వరంలో గోదావరి, సరస్వతి ఘాట్ల వద్ద వరద ఉధృతిని ఎస్పి కిరణ్ ఖరేతో కలిసి పరిశీలించారు. బుధవారం ఉదయం 7గంటలకు సిడబ్ల్యూసి నివేదిక ప్రకారం 12.220 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్టు ఆయన తెలిపారు. ప్రజల ప్రాణరక్షణలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆరోగ్య తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నది పరివాహక గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు ముందుగానే సమాచారం అందించడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి సురక్షిత ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితులలో సేవలు అందించడానికి ఎన్డిఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎస్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యంత్రాంగం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అత్యవసర సేవలకు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన 9030632608 నంబర్కు కాల్ చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ప్రజలకు సూచనలు చేశారు. వరద పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. నది తీర ప్రాంతాలకు వెళ్లరాదని తెలిపారు. వరద నీటిలో వాహన ప్రయాణాలు చేయరాదన్నారు. పిల్లలు, వృద్ధులను జాగ్రత్తగా ఉంచాలని తెలిపారు. అధికారులు జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలన్నారు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ..అత్యవసర సేవలకు పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఏదేని అత్యవసర పరిస్థితిలో పోలీస్ కంట్రోల్ రూము 100కు కాల్ చేయాలని తెలిపారు. పరిసరాల్లోకి ప్రజలు వెళ్లకుండా పోలీస్ పటిష్ట నియంత్రణ చేయాలని సూచించారు. ఎగువ ప్రాజెక్టుల నుండి వరద వస్తున్నందున ఎప్పటికప్పుడు వరద సమాచారం ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేయాలని, ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అనంతరం అన్నారం వెళ్ళు రహదారిలో చంద్రుపల్లి వద్ద కాజ్వే పై నీళ్లు చేరిన ప్రాంతాన్ని పరిశీలించారు. పూర్తిగా నీరు తగ్గే వరకు ప్రజలను ప్రయాణాలు చేయకుండా భారీ కేడింగ్ కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు, మహదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్సై గన్రెడ్డి తమాష రెడ్డి, పాల్గొన్నారు.

# 15బాటిల్ల గడ్డిమందు పట్టివేత

మహదేవపూర్, ఆగష్టు 20, ప్రభాతవార్త

మహారాష్ట్ర నుండి అడవిముత్తారంకు అక్రమంగా తరలిస్తున్న గడ్డి మందు(గ్లాయిసిల్)ను మహదేవపూర్ ఎస్సై కే.పవన్ కుమార్ తన సిబ్బందితో యుక్తంగా అంబటిపల్లిలో గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా బుధవారం పట్టుకున్నట్లు తెలిపారు. మేడిగడ్డ వద్ద నమ్మదగిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లగా అప్పుడే అక్కడ ఒక మనిషి అనుమానస్పదంగా కనిపించగా అతన్ని ఆపి అతని దగ్గర ఉన్న ఒక సంచిని తనిఖీ చేయగా ఆ సంచిలో 15 బాటిల్ల గడ్డి మందు(గ్లాయిసిల్) కనబడిందన్నారు. వెంటనే ఎస్ఐ అట్టి 15 బాటిల్ ల గడ్డి మందు (గ్లాయిసిల్)ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఉపాధ్యాయులు బోధన పద్ధతిని మార్చుకోవాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారజెడ్**

**పి ఎస్ ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త :** ఉపాధ్యాయులు బోధన పద్ధతిని మార్చుకొని విద్యార్థులకు మెరుగైన విద్య బోధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ నగరంలోని సుందరయ్య నగర్ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. సుందరయ్య నగర్ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుల విద్యార్థుల ఎఫ్ ఆర్ సి హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల తెలుగు ఇంగ్లీష్ హిందీ భాషల పఠన సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించి, విద్యార్థులు సక్రమంగా చదవకపోవడంపై సంబంధిత ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బోధన పద్ధతులను మార్చుకోవాలని, అందుకుగాను ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో వసతులు, విద్యార్థుల ఆహార మెను, వంటగదిని పరిశీలించారు. రోజువారి మెనూ పక్కగా అమలు చేయాలన్నారు. విద్యార్థుల నుండి భోజనం నాణ్యత పై ఫీడ్బ్యాక్ తీసుకొని వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెనూ పక్కగా అమలు చేయాలన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని, అందరూ విద్యార్థులు యూనిఫామ్ ధరించి పాఠశాలకు వచ్చేలా చూడాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. అధికారులచే నిరంతరం ఆకస్మిక తనీఖీలు కొనసాగుతాయని ఏదైనా లోపం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న రెండు గదుల మరమ్మతులకు చర్యలు చేపట్టాలని డీఈఓ ను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డీఈఓ జ్ఞానేశ్వర్, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## రైతులను గోసపుచ్చుకుంటున్న పిఏసిఎస్ అధికారులు..!

**-బిఆర్ఎస్ నాయకుడు రామిళ్ల రాజబాపు**

కాటారం, ఆగష్టు 20, ప్రభాతవార్త

యూరియా కోసం పిఏసిఎస్ కార్యాలయానికి వెళ్తే ఆధార్ కార్డు, పట్టాదారు పాస్బుక్లు తీసుకురండి అంటూ తిప్పి తిప్పి అరిగోస పెడుతున్నారని బిఆర్ఎస్ నాయకుడు రామిళ్ల రాజబాపు ఆరోపించారు. అధికార పార్టీ నాయకులకు అయితే ఏ పత్రము అవసరం లేదని, ఎన్ని కావాలంటే అన్ని ఇచ్చి పంపుతున్న వైనం కాటారం మండలంలో జరుగుతుందన్నారు. మంత్రి పొలానికి ఆటోలో 30బస్తాలు ఒకేసారి పంపిన పిఏసిఎస్ అధికారులు పంపారన్నారు. ప్రజల అవసరాలను తెలుసుకొని సమస్యలు పరిష్కరించాల్సింది పోయి వారే ఇలా చేయడం ఏంటని అన్నారు. పిఏసిఎస్ ఆధ్వర్యంలో పంపిణీ చేయాల్సిన యూరియా బస్తాలను సంబంధిత అధికారులు వారికి నచ్చిన వారికి ఇష్టం వచ్చిన విధంగా, నచ్చని వారికి పత్రాల సాకుతో, ఒకరికి ఒకటి, రెండు కూడా ఇవ్వడం లేదని, అన్నారు. రైతులు ఉదయం 6గంటలకు వస్తే మధ్యాహ్నం తిండి తిప్పలు మాని సాయంత్రం 6గంటల వరకు కూడా యూరియా బస్తాలు, ఒకరికి ఒకటి రెండు మాత్రమే ఇయ్యడంతో, కొందరికి మొత్తమే స్టాకు అయిపోయి అందకపోవడంతో, రైతులు తనకు అవసరం ఉన్న యూరియా కోసం మరుసటి రోజు కూడా వచ్చి క్యూలైన్లలో గంటల తరబడి రోజంతా నిలబడాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు స్పందించి రైతులను గోస పెడుతున్న పిఏసిఎస్ కాటారం అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రైతులకి సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతులతో కలిసి భారస ఆధ్వర్యంలో కాటారం అంబేద్కర్ ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

# యూరియా అందించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**గార్ల, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

రైతాంగానికి యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైయ్యాయని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. బుధవారం గార్ల మండల కేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో రైతాంగానికి సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి 9లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేవలం 3లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా జరిగిందని విమర్శించారు. యూరియా కొరత వలన పత్తి, మొక్కజొన్న, అపరాల పంటలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మంత్రులు మాత్రం ఇబ్బడి ముబ్బడిగా యూరియా ఉందని రాష్ట్రానికి లక్షల మెట్రిక్‌టన్నుల యూరియా పంపించామని చెబుతున్నారని ఇవన్ని రైతులను మోసంచేయడానికే అన్నారు. యూరియా కోసం రైతులు చెకోర పక్షుల్లా తిరుగుతున్నారని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగంపై వివక్షతను వీడి యూరియాను రైతులకు అందజేయాలన్నారు. యూరియా లేదని నానోయూరియాను అధిక ధరలకు ఇవ్వడం సరైంది కాదన్నారు. వ్యవసాయశాఖ దృష్టి పెట్టి బ్లాక్‌మార్కెట్ జరుగకుండా సొసైటిల ద్వారా వ్యాపారస్తుల ద్వారా యూరియా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, శ్రీధర్, సక్కు, లింగయ్య, చైతన్య, వీరభద్రం, పాపయ్య, అంజయ్య, భద్రయ్య, గణేష్, శంకర్, రాందాస్, గురువయ్య, తదితరులు పాల్గొన్నారు.




## సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం

**దుగ్గొండి, ఆగస్టు 20, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటివని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఆటో కార్మిక సంఘం ఐఎన్‌టియుసి కార్మిక సంఘం నర్సంపేట ఎమ్మెల్యే స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కష్టపడుతామన్నారు. ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో తనవంతు సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అందించడానికి నిరంతరం పాటుపడుతామన్నారు. ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణాలు కొనసాగించాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నుకున్న కమిటిని సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, మాజీ సర్పంచ్‌లు ఎర్రల్ల బాబు, హింగోలి రాజేశ్వర్‌రావు, ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు ద్యాగం శివాజీ, అధ్యక్షుడు బండి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నేదురు రాజేశ్వర్‌రావు, కొత్తకొంగ రవివర్మ, బండారి ప్రకాష్, రాజు, కుమార్, రవీందర్, నాగరాజు, అలువాల రాజు, భూక్య సతీష్, గైని భాస్కర్, చిరంజీవి, రాజబాబు, సాంబచారి, సూరయ్య, శ్రీనివాస్, మహేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బోధనోపకరణల ద్వారా మెరుగైన ఫలితాలు

**నర్మెట, ఆగస్టు 20 ప్రభాతవార్త :**

ఉపాధ్యాయులు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (బోధనోపకరణాలు) ద్వారా విద్యార్థులకు సులభ మార్గంలో భోధన చేపట్టాలని మండల విద్యాశాఖ అధికారి యం.ఐలయ్య పేర్కొన్నారు. బుధవారం నర్మెట్ట మండలకేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో మండలస్థాయి టీ.ఎల్.ఎం మేళా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుండి ఉపాధ్యాయులు తమ బోధనోపకరణాలు ప్రదర్శించారు. ఇందులోని విజేతలు త్వరలో జరిగే జిల్లాస్థాయి మేళాలో పాల్గొననున్నారు. హడాక్ మానిటరింగ్ అధికారి బి.శ్రీనివాస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నీలంవేణు, గోపాల్‌రెడ్డి, కమల న్యాయనిర్ణేతలు వాసుదేవరెడ్డి, పద్మ, శామ్యూల్ ఆనంద్, శ్యామలాదేవి, ఉపాధ్యాయులు, సి.ఆర్.పిలు పాల్గొన్నారు.




## యూరియా పంపిణీలో ప్రభుత్వాలు విఫలం

**రఘునాథపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి మండలకేంద్రంలో స్థానిక అంగడి బజార్లో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్‌ను బుధవారం సీపీఎం నాయకులు సందర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ మాట్లాడుతూ అదను దాటిపోతున్న సరిపడ యూరియా అందుబాటులో లేకపోవడం, లోడు వచ్చిందని తెలిసిన వెంటనే తెల్లారవారసరికే ఆయా కార్యాలయ ఎదుట లైన్లో నిల్చుంటున్నామని రైతులు తెలిపారు. పంటల సాగు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న రైతన్నకి యూరియా సరఫరా చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందించాలని లేనియెడల రైతులను ఏకం చేసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలకమిటీ సభ్యులు పొదల నాగరాజ్, పొదల లవకుమార్, నాయకులు కడారి ఆంజనేయులు, కడారి ఐలయ్య, పొదల దేవేందర్, ఆరూరి యాదగిరి, మల్లేష్, వెంకటయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్స్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

**మహబూబాబాద్ అగ్రికల్చర్, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని సింగారం గ్రామంలో ఉన్న శ్రీ రామలింగేశ్వర ఫర్టిలైజర్స్, ఫెస్టిసీడ్స్ ఎరువుల దుకాణాన్ని మహబూబాబాద్ డివిజన్ ఏడిఏ శ్రీనివాస్, తహశీల్దారు రాజేశ్వర్, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డిలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సదరు ఎరువుల దుకాణంలో 62బస్తాలు ఈపాస్ మిషన్ ద్వారా అమ్ముకుండా రైతులకు నేరుగా విక్రయించారని, ఫర్టిలైజర్ స్టాక్ రిజిస్టర్, బోర్డు, రైతులకు బిల్లులు ఇవ్వకపోవడం, ఎఫ్‌సివో-1985చట్టం ప్రకారం లేకపోవడం వలన డీలర్ లైసెన్స్‌ను సస్పెన్షన్‌కై పై అధికారులకు పంపినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన ఫర్టిలైజర్స్ దుకాణదారుల యజమానులపై చర్యలు తీసుకుంటామన్నారు.



# నేరాలు-దారుణాలు

## యూరియా అందించడంలో ప్రభుత్వాలు విఫలం

**బచ్చన్నపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త :**



రైతులకు సరిపడా యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. బుధవారం బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ రైతులకు యూరియా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సరిపడా యూరియాను అందించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులను ఏకం చేసి ఉద్యమాలు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్‌రెడ్డి, మిన్నలాపురం ఎల్లయ్య, రామగల అశోక్, గంగారమైన సమ్మయ్య, రాలబండి కనుకచారి తదితరులు పాల్గొన్నారు.

## ఫొక్సో కేసులో వ్యక్తికి జైలుశిక్ష

**బయ్యారం, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని ఒ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కొట్టె జానయ్యపై ఫొక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. బుధవారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో బయ్యారం పోలీస్ స్టేషన్‌లో బాధితురాలి తల్లి తన కూతురు పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కోర్టులో సాక్ష్యాదారాల ఆధారంగా జిల్లా సెషన్స్ కోర్ట జడ్జి ఎం.డి అబ్దుల్ రఫీ ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.600 జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ కేసును ఇన్వెస్టిగేషన్ చేసిన బయ్యారం ఎస్సై తిరుపతి, కోర్టు కానిస్టేబుల్ రాజు, కోర్టు లైసన్ ఆఫీసర్ జీనత్, పి.పి వెంకటయ్య, గణేష్ ఆనంద్‌లను మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్ అభినందించినట్లు తెలిపారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**చిన్నగూడూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే ధర్మసోత్ రెడ్యానాయక్ జన్మదిన వేడుకలను బుధవారం వారి స్వగ్రామం మండలంలోని ఉగ్గంపల్లిలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారిగా తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపి కవిత, మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, యువ నాయకులు రవిచంద్రులు కేక్ కట్‌చేయించి శుభాకాంక్షలు తెలిపారు.

**-మండల యూత్ ఆధ్వర్యంలో...**

చిన్నగూడూరు మండలయూత్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ జన్మదిన వేడుకలను మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు రాంసింగ్, మంగపతిరావు, బంటు ఉపేందర్, ధారాసింగ్, చెన్నయ్య, చెన్నారెడ్డి, మురళి, శ్రీరాములు, గండి ఉప్పలయ్య, కొమురెల్లి, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, మంగ్యానాయక్, యాదగిరి, బాధావత్ సురేష్, జోసెఫ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాటారం వార్త

# బిఆర్ఎస్ నాయకులకు మతి భ్రమించింది

**-ఎస్సీసెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాపు**

కాళేశ్వరం, ఆగష్టు 20, ప్రభాతవార్త

బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని, బిఆర్ఎస్ నాయకులకు సహాయం చేయడం చేతకాదని, చేసిన వారిపై చిల్లర విమర్శల అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాపు అన్నారు. మేడిగడ్డ గేట్లు తెరవడం వాళ్ళ లెంకలగడ్డకి చెందిన ముగ్గురు విద్యార్థులు నీట మునిగి బిఆర్ఎస్ పాలనలో చనిపోతే కనీసం రూపాయి సహాయం చేయని బిఆర్ఎస్ నాయకులు, సహాయం చేసినా ప్రజా ప్రభుత్వంపై నిందల అని అన్నారు. ఆరోజు లెంకలగడ్డ విద్యార్థుల సహాయక చర్యలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొనలేదని, కనీసం ఆ కుటుంబాలని పరామర్శించని వారు మా పార్టీపై ఆరోపణల అని అన్నారు. ఆరోజు విద్యార్థుల కుటుంబాలను ఆనాటి ఎమ్మెల్యే దుద్దిళ్ల



శ్రీధర్‌బాబు కుటుంబాలను పరామర్శించి అండగా నిలబడ్డారని అన్నారు. ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం చేసింది కూడా శ్రీధర్‌బాబేనని, బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో కనీసం పార్టీ పరంగా కానీ, జడ్పీ ఛైర్మన్ హోదాలో కానీ ఆ కుటుంబాలకు చిల్లి గవ్వ సహాయం చేయని నాయకుడు పుట్ట మధు అని అన్నారు. ఇటీవల మేడిగడ్డ ఈతకు వెళ్లి అంబట్‌పల్లి గ్రామానికి సంబంధించిన విద్యార్థులు నీట మునిగి చనిపోతే, ఢిల్లీ పర్యటన రద్దు చేసుకొని ఆ కుటుంబాలని పరామర్శించి ప్రభుత్వపరంగా లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా, వారికి ఇందిరమ్మ ఇల్లు, అలాగే చనిపోయిన కుటుంబాలకు శ్రీధర్‌బాబు స్థానిక నాయకుడు మాజీ సర్పంచ్ ఏరవెల్లి విలాస్ రావు ప్రతీ కుటుంబానికి 10,000/ రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థుల శవాలపై రాజకీయం చేయడానికి మహాదేవపూర్ ప్రభుత్వ హాస్పిటల్‌కి వచ్చి అక్కడ మీడియా సమావేశం పెట్టి ముఖం చాటేసుకొని పోయినా బిఆర్ఎస్ నాయకుడు పుట్ట మధు ఆ కుటుంబానికి చిల్లిగవ్వ ఆర్థిక సహాయం చెయ్యలేదన్నారు. కనీసం సొంత కార్యకర్తలకి కూడా రూపాయి సహాయం చేయని వారు మాపై, మా నాయకుడిపై విమర్శలలా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లో కాళేశ్వరం నుండి మెదలు పెడితే అన్నారం, సూరారంలో ఎంతో మంది గోదావరిలో మునిగితే ఎవరికైనా ఒక్కరికీ రూపాయి నష్టపరిహారం ఇప్పించిన దాఖాలాలు ఉన్నాయా అని అన్నారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఇద్దరు పిల్లలు చనిపోతే ఆ కుటుంబానికి సహాయం చెయ్యని నోరు, చిల్లర రాజకీయాలు చేయడం సరికాదని హితవు పలికారు. వారితో పాటు మండల కాంగ్రెస్ నాయకులు కొండగోర్ల సంతోష్ పాల్గొన్నారు.

## ఎస్సై రాజశేఖర్‌కు సన్మానం

కాటారం, ఆగష్టు 20, ప్రభాతవార్త



కాటారం ఎస్సై-2 గా బాధ్యతలు చేపట్టిన కోడూరి రాజశేఖర్‌ను బుధవారం పద్మశాలి సంఘం నాయకులు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మానించిన వారిలో దోమల సురేష్, దోమల రాజశేఖర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## కాటారం ఎస్సై-2గా రాజశేఖర్

కాటారం, ఆగష్టు 20, ప్రభాతవార్త



కాటారం ఎస్సై-2 గా కోడూరి రాజశేఖర్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ప్రొహిబిషనరీ ఎస్సైగా ఇది వరకు విధులు నిర్వర్తించారు. ఈసందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ..శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా సరే చట్టపరంగా చర్యలు తప్పవని అన్నారు.

## కిరాణా షాపులో చెలరేగిన మంటలు

**-అగ్నికి ఆహుతైన బైక్, గృహోపకరణలు, కిరాణ సామాన్లు**

**-సుమారు రూ.5 లక్షల ఆస్తి నష్టం**

మల్హర్‌రావు, ఆగష్టు 20, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన అయిత శ్రీనాథ్ అనే వ్యక్తి యొక్క ఇల్లు, కిరాణ దుకాణం మంగళవారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు కాలిపోయింది. ఈ ప్రమాదంలో మోటారు బైకు, టీవీ, ఇతర గృహోపకరణాలు, కిరాణ సామాన్లు పూర్తిగా కాలిపోయినట్లు అయిత శ్రీనాథ్ తెలిపారు. విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకున్న డిప్యూటీ తాసిల్దార్ సుంకరి శ్రీనివాస్ ప్రమాదం జరిగిన తీరును, జరిగిన నష్టాన్ని పరిశీలించారు. ఈ ప్రమాదంలో దాదాపు రూ.5లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. ఇది ఇలా ఉండగా అగ్ని ప్రమాదం షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిందా లేక ఎవరైనా దుండగులు కావాలనే చేశారా అనే అనుమానాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## 22న కాళేశ్వరంలో లక్ష పుష్పార్చన

కాళేశ్వరం, ఆగష్టు 20, ప్రభాతవార్త




మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల శ్రీకాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ శుభానంద అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా రేపు ఉదయం 11గంటలకు లక్ష పుష్పార్చన, సామూహిక శ్రీ లలిత సహస్రనామ పారాయణం నిర్వహించబడుతుందని దేవస్థానం ఈఓ ఎస్.మహేష్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఈ మహోత్తర కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమం అనంతరం అర్చకులు, వేద పండితుల ఆశీర్వచనం భక్తులు తీసుకొని అమ్మవారి కృపకు పాత్రులై, తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

## నీట మునిగిన పత్తి చేనులు

**-ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు**

కాళేశ్వరం, ఆగష్టు 20, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం పూసుకుపల్లి గ్రామానికి చెందిన బొల్లం సురేష్ ఐదు ఎకరాల విస్తీర్ణంలో పత్తి సాగు చేశాడు. గత నాలుగు రోజుల నుండి రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువన ఉన్న కడెం, ఎల్లంపల్లి ప్రాజెక్టుల గేట్లు ఓపెన్ చేసి నీటిని వదలడంతో గోదావరి, ప్రాణహిత నదులు ఉగ్రరూపం దాలుస్తూ ప్రవహిస్తుండడంతో పూసుకుపల్లి గ్రామానికి చెందిన కొంతమంది రైతుల పంట పూర్తిగా నీట మునిగింది. ఎకరం చేను 20,000/ రూపాయలు వెచ్చి ంచి కౌలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్న రైతులు పంట నీట మునగడంతో కన్నీటి పర్యంతమవుతున్నారు. 50 వేల నుండి లక్ష రూపాయల వరకు పంట నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని వేడుకున్నారు.

## 2లక్షల 50వేల ఎల్ఓసీ అందజేత

కాటారం, ఆగష్టు 20, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రమైన గారెపల్లికి చెందిన సబ్బాని దివ్య అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతుంది. దీంతో మంత్రి శ్రీధర్‌బాబుకు అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించిన సమస్యను విన్నవించుకోగా వెంటనే స్పందించి రూ.2,50,000/- ఎల్ఓసీ మంజూరు చేపించి ఇప్పించారు. ఈమేరకు వారికి మంత్రి శ్రీధర్‌బాబు ఆసుపత్రి సహయకులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందించినట్లు తెలిపారు. ఎల్ఓసీ మంజూరు చేసి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్‌బాబుకు దివ్య కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అనారోగ్య బాధితులకు తోట జనార్ధన్ పరామర్శ

కాటారం, ఆగష్టు 20, ప్రభాతవార్త

కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని గంట గూడెంకు చెందిన బౌతు సారమ్మ అనారోగ్యానికి గురి కావడంతో మాజీ ఎంపిటీసీ తోట జనార్ధన్ బుధవారం ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పరామర్శించి ఆర్థిక సహయం అందజేశారు. అదేవిధంగా గారెపల్లి తోటవాడకు చెందిన తోట సమ్మక్క అనారోగ్యంతో బాధపడుతూ ఎంజిఎంలో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించడంతో పాటు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వారి కుటుంబానికి ధైర్యం కల్పించారు. బౌతు సారమ్మ పరామర్శలో గంట శ్రావణ్, గంట బాపు, వేములవాడ రాజబాబు, కొండగోర్ల సుశాంత్ తదితరులు ఉన్నారు.

## బిజేపి మండల నూతన కార్యవర్గం ఏర్పాటు

**-మండల అధ్యక్షునిగా పాగె రంజిత్ కుమార్**

కాటారం, ఆగష్టు 20, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలో నిర్వహించిన బిజేపి ఐదు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిలుగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, చల్ల నారాయణ రెడ్డిలు కాటారం మండల బీజేపీ నూతన కార్యవర్గంని ప్రకటించారు.మండల అధ్యక్షులుగా పాగె రంజిత్ కుమార్, ఉపాధ్యక్షులుగా, తోడే వీరారెడ్డి, గంట అంకయ్య, చీర్ల బాపురెడ్డి, చీర్ల అశోక్ రెడ్డి, పర్తిరెడ్డి హన్మయ్య, ఇజమూరి సదానందం, మండల ప్రధాన కార్యదర్శులుగా ఆత్మకూరి స్వామి యాదవ్, గోగుల రాజేష్, మంత్రి సునీల్, బొంతల రవీందర్ ముదిరాజ్, కార్యదర్శులుగా, పెంట మధు, బండి రమేష్, బొడ్డు శివ, గండు మల్లారెడ్డి, ముద్రకోళ్ల సుధాకర్, గాలి సారయ్యలను పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి ప్రకటించారు. కోశాధికారిగా తోడే శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ మోర్చా గండు తిరుపతి, మోర్చా వేముల లింగయ్య, చందుపట్ల సునీల్ రెడ్డి, చల్ల నారాయణ రెడ్డి నియమించారు. కార్యక్రమంలో మహాముత్తారం, మహాదేవపూర్, మలహార్ మండలాల అధ్యక్షులు, పూర్ణ చందర్, మనోజ్, శ్రీకాంత్, దుర్గం తిరుపతి, బండం మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్చ్ నిర్మాణ జాప్యంపై కలెక్టర్ ఆగ్రహం

**-దేవాదాయ ఇంజనీరింగ్ అధికారులపై కలెక్టర్ మండిపాటు**

**-అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు..**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

కాళేశ్వరం, ఆగష్టు 20, ప్రభాతవార్త



కాళేశ్వరంలో గోదావరి ఘాట్ వద్ద ఆర్చ్ నిర్మాణంలో అలసత్వం ప్రదర్శించిన దేవాదాయ శాఖ ఇంజనీరింగ్ అధికారులపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం కాళేశ్వరంలో వరద ఉధృతి పరిశీలనకు వచ్చిన కలెక్టర్ ఘాట్ వద్ద ఆర్చ్ నిర్మాణ పనులను పరిశీలించారు. దేవాదాయ శాఖ ఏఈ అశోక్ కు నిర్మాణంలో ఎందుకు జాప్యం జరుగుతుందని సరస్వతి పుష్కరాల సమయం నుండి ఇదే పరిస్థితి కొనసాగుతుంటే ఇప్పటి వరకు ఎందుకు పూర్తి చేయలేకపోయామని అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్మాణ పనులు పూర్తి చేయాలంటే ఇపుడు వర్షాలు వస్తున్నాయని కారణాలు చెప్పడం సరికాదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజల సౌకర్యం దృష్ట్యా నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేసి, అవసరమైన మరమ్మత్తులు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలసత్వం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

నర్సంపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త



పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధానమంత్రి భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి గణ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ గారు మాట్లాడుతూ ఆధునిక భారత రూపశిల్పి. భారత యువ శక్తికి ప్రేరణ. సాంకేతికతను గ్రామీణ భారతానికి చేర్చిన మార్గదర్శిదేశ ఐక్యత కోసం తన ప్రాణాలు అర్పించిన నాయకుడు రాజీవ్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాజి వైస్ ఎంపీపీ చింతల సాంబ రెడ్డి, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు గంధం నరేందర్, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్స్ మాదాసి రవి, పంబి వంశీ కృష్ణ, ఉపాధ్యక్షులు కొంపెల్లి విజేందర్ రెడ్డి, వేముల సారంగం గౌడ్, ప్రచార కార్యదర్శి కోయ్యేడి సంపత్, మహిళ కమిటీ పట్టణ అధ్యక్షురాలు ధోని కీర్తన,. సీనియర్ నాయకులు గాజుల. రమేష్, గందు గిరిధర్, ముత్తినేని వెంకన్న, లక్కర్స్ రమేష్, రామగోని సుధాకర్, గోపు మహేందర్ రెడ్డి, కొల చరణ్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....:**దివంగత మాజీ ప్రధాని భారత రత్న రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుదవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆ మహానుభావుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. అనంతరం మిఠాయిల పంపిణి చేపట్టి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ దేశానికి ఐటి రంగాన్ని పరిచయం చేసిన మహనీయుడు రాజీవ్‌గాంధీ అని ఆయన ఆశయ సాధన కోసం నేటి యువతతో పాటు ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఆంగోతు పూల్‌సింగ్, పెంతల కొమురారెడ్డి, మండల కార్యదర్శులు జెట్టి రామ్మూర్తి, జిల్లా మునేందర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య బావ్‌సింగ్, డ్యాగల కృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, మాజీ సొసైటి డైరెక్టర్ చిట్యాల ఉపేందర్‌రెడ్డి, నాయకులు ఇంద్రారెడ్డి, మహేష్, మదనాచారి, వీరన్న తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**నెక్కొండ :** దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, ఓబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్ లావుడియా తిరుమల్ మాదాటి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను,కర్ర చెన్న రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సముద్రాల కనకయ్య, నేకొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మిరబోయిన రమేష్, కొత్తపల్లి రత్నం, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు ఇదంపాక ప్రకాశం, మైనార్టీ నాయకులు షేక్ షబ్బీర్, ఈదునూరి దిలీప్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, బొడ్డుపల్లి యాదగిరి, భాను, భీమన్న బొల్లబోయిన సురేష్, కదురు సాంబయ్య, ఎండి అఫ్జల్, తాళ్ల పెల్లి భాస్కర్ , ఇటికాల సంజీవ, గట్ల వరుణ్, రావుల రాజు, బానోత్ చిన్న, చిన్నూరి కార్తీక్, కొంగర దినేష్ తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....:** స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు మండల కేంద్రం చెన్నారావుపేటలో బుదవారం ఘనంగా జరిగాయి. 81వ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల కార్యాలయంలో అధ్యక్షుడు సిద్దెన రమేష్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, మండల ఉపాధ్యక్షులు ఈర్యనాయక్, భూక్య మోహన్‌నాయక్, చెవ్వ వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ కోరె కుమారస్వామి, మండల యూత్ అధ్యక్షులు బండి హరీష్, ప్రచార కార్యదర్శి మాదారపు చరణ్,బొంత శ్రీను, కుండె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన రంజిత్ రెడ్డి

నెక్కొండ, ఆగస్టు 20, ప్రభాతవార్త



నెక్కొండ మండలం బంజరు పల్లి గ్రామానికి చెందిన ఆశా వర్కర్ తడుగుల మధులత మృతి చెందగా మృతదేహంపై పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆయనతో పాటు నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, లావుడియా తిరుమల్ చౌహాన్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, బంజర్ పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్ర రాజు, సీనియర్ నాయకులు జనగం వెంకన్న, సాంబరాజు, సతీష్, అప్ప స్వామి, పొన్నాల స్వామి, భూక్య తిరుణల్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీకృష్ణుడి ఊరేగింపు వేడుకలు

చెన్నారావుపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త



మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో శ్రీకృష్ణుడి ఊరేగింపు వేడుకలు బుదవారం వైభవంగా జరిగాయి. శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని త్రైత సిద్దాంత ప్రభోద సేవాసమితి హిందూ జ్ఞానవేదిక వారి ఆధ్వర్యంలో ఎల్లాయిగూడెంలో ఈ నెల 16న శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ప్రతిష్టింప చేశారు. ఐదు రోజుల పాటు నిత్యం శ్రీకృష్ణుడికి పూజలు నిర్వహించి భగవద్గీత శ్లోకాలను ఆలపించారు. చివరి రోజు బుదవారం సాయంత్రం గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. వాడవాడన భక్తులు తరలివచ్చి కృష్ణుడిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి అధ్యక్షులు ఓంప్రకాష్ ఆచారి, కిరణ్‌చారి, హనుమయ్య, రమణాచారి, ముత్తయ్య, రాజేష్, రంజిత్, రాజేశ్వర్‌రావు, రాణి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## పత్తి దిగుమతులపై సుంకాలు ఎత్తివేయాలి

దుగ్గొండి, ఆగస్టు 20, ప్రభాతవార్త



పత్తి దిగుమతులపై సుంకాలను వెంటనే ఎత్తివేయాలని పత్తి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ పుచ్చకాయల కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో బుదవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుమతులపై సుంకం నిర్ణయంతో రైతాంగం ఆత్మహత్యలు మరింత పెరుగుతాయన్నారు. భారత దేశంలో పత్తిసాగు విస్తీర్ణం సుమారు 120.55 లక్ష హెక్టార్ల పాట్లు మన రాష్ట్రంలో దాదాపు 40 లక్షల ఎకాల పైన పత్తి పండిస్తున్నారన్నారు. 2014లో అధికారంలోకి వస్తే డా.స్వామినాథన్ సిఫార్సులను అమలు చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించారన్నారు. రైతులకు ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పి ఆగస్టు 19 నుంచి సెప్టెంబర్ 30 వరకు పత్తి దిగుమతులపై 11 శాతం సుంకాలను రద్దు చేయడం పత్తి ధరలపై నేరుగా ప్రభావం పడుతుందన్నారు. వ్యాపారస్తులు సిండికేట్‌గా మారి పత్తి రైతుల కష్టాన్ని దోపిడి చేసే అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల మన రాష్ట్రంలో చిన్న సన్నకారు పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ సంవత్సరం పత్తి క్వింటాకు రూపాయలు 10075 రూపాయలు ప్రకటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాల వల్ల వ్యవసాయ రంగం సంక్షోభం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ మూడు శోభన్, జిల్లా అధ్యక్షుడు చల్ల నర్సింహారెడ్డి, కడియాల వీరాచారి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నల్లబెల్లి ఆగస్టు 20 ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఎండి సర్వర్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారము 5000 ఆర్థిక సాయం అందజేసినట్లు ఆ పార్టీ గ్రామ అధ్యక్షుడు బత్తిని మహేష్ పేర్కొన్నారు. బుధవారం ఆ కుటుంబాన్ని పరామర్శించడం తోపాటు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు కొండి అశోక్. పరికి పవన్.మురికి రవీందర్. భాషబోయిన సమ్మయ్య. కొత్తపల్లి రమణాచారి. గాజుల బిక్షపతి. కనకం సాల్మాన్. సాగర్ కన్నబోయిన రాజు. కిషోర్ సురేష్ బత్తిని హరీష్. కోడూరి సిద్దు. కొండి శంకర్. మాదారపు రాజు.గణేష్ ఆజాద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టుబడిన వాహనాలకు వేలం పాట

నర్సంపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త



నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నేరాలలో పట్టుబడిన వాహనాలకు వరంగల్ రూరల్ జిల్లా ప్రొహిబిషన్ అధికారి అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ మురళీధర్ సమక్షంలో బహిరంగ వేలాన్ని బుదవారం నిర్వహించారు. ఇట్టి వేలంపాటలో అధిక సంఖ్యలో పాల్గొని 19 వాహనాలను కొనుగోలు చేశారు. ఈ వాహనాల విక్రయం ద్వారా 2,73,000 రూపాయలు, దీనిపై జీఎస్టీ 38,460 రూపాయలు మొత్తం 3,11,460 రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చినట్లు ఎక్సైజ్ సీఐ నరేష్‌రెడ్డి తెలిపారు.ర్పంచ్ సుమన్, నాజీతండా మాజీ సర్పంచ్ బాలకిషన్‌తో పాటు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## దనుర్వాతంను నిర్మూళించాలి

దుగ్గొండి, ఆగస్టు 20, ప్రభాతవార్త



చిన్నపిల్లలకు టీకాలు వేయిస్తే దనుర్వాతం తగ్గించవచ్చునని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండలంలోని మల్లంపల్లి పల్లెదావఖానలో చిన్నపిల్లలకు టీకాలకు బుదవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటి నుండి 16 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా టీకాలు వేయిస్తే కోరింత దగ్గును నిర్మూళించవచ్చునని అన్నారు. పిల్లల ఎదుగుదల పెంపొందిస్తుందన్నారు. గ్రామాల్లో సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి చిన్నపిల్లలు తప్పిపోకుండా టీకాలు పడేవిధంగా చేయాలన్నారు. గర్భిణీస్త్రీల నమోదు చేయాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. కాల్చివడపోసిన నీరు త్రాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.భరత్‌దకుమార్, హెచ్ఈవో సాంబయ్య, ఏఎన్ఎం కోమల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగుల పంపిణి

చెన్నారావుపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త

మండలంలోని కోనాపురం పాఠశాలలో బుదవారం విద్యార్థులకు బ్యాగులను పంపిణి చేశారు. గ్రామానికి చెందిన మైదం హారతి రాకేష్ దంపతుల కుమారుడు పి.వర్ధన్ మొదటి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను పురస్కరించుకొని వారు పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బ్యాగులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

## ములుగులో ప్రారంభమైన తీజ్ ఉత్సవాలు

**ములుగు, ఆగష్టు 20, ప్రభాతవార్త :**

ములుగు పట్టణం యందు మంగళవారం నుండి తీజ్ ఉత్సవాలు ప్రారంభ మైనాయి. తీజ్ ఉత్సవాలు తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు లంబాడ గిరిజనుల ఆరాధ్య దైవమైన మేరమ్మ తల్లికి, సేవాలాల్ మహారాజ్ కి తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ మహిళలు, యువతులు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ తమ భక్తి శ్రద్ధలను చాటు కుంటారు. లంబాడి సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పే పండుగలో అతి ముఖ్యమైనది తీజ్ పండుగ. తీజ్ అనగా గోధుమ మొలకలు అని అర్థం. ఈ పండుగను యువతులు వారి మనసులో కోరికలు కోరుకోవడం కోరికలు నెరవేరుతాయని పెళ్లి కానీ అమ్మాయిలు శ్రావణ మాసంలో తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకుంటారు. పశుసంపద,పాడిపంటలు ప్రజలందరూ బాగుండాలని దేవతలను కోరుతూ సంపూర్ణమైన ఆరోగ్యం ప్రసాదించాలని ఆడపడుచులు దేవుళ్ళను వేడుకుంటారు. తొమ్మిది రోజులు జరిపే ఘట్టాలలో మొదటి ఘట్టం సీత్లా భవానికి పూజా కార్యక్రమం రోజున గట్టమ్మ వద్ద పూజ చేయడం జరిగింది. 20.08.2025 బుధవారం సాయంత్రం 06:00 నుండి బుట్టు కట్టుట కార్యక్రమము. 21.08.2025 నుండి 26.08.2025 వరకు



ప్రతిరోజు రాత్రి సాంస్కృతిక కార్యక్రమములు... ఈ కార్యక్రమంలో కుల పెద్దలు పోరిక గోవింద్ నాయక్, సభావత్ మోతీలాల్, భానోత్ దేవ్ సింగ్, భూక్య సోమనాయక్, హట్కార్ సమ్మయ్య, పోరిక భగవాన్ నాయక్, పోరిక మోహన్ లాల్, అజ్మీర రాజు నాయక్, తీజ్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గుగులోత్ కిషన్, ప్రధాన కార్యదర్శి అంగోత్ వినాయక్, కోశాధికారి పాడియా రవి, ఉపాధ్యక్షులు కుమార్ పాడియా, తిరుపతి, సమ్మూలాల్, వరమ్ సింగ్, రమేష్, రాహుల్, రవి, చందూలాల్, అనిల్, శ్రీనివాస్ నాయక్, అంగోత్ రాజు నాయక్, పోరిక అనంతరం, భూక్య మోహన్, పోరిక జయరాం, పోరిక సునీల్, శంకర్, లావుడ్య రమేష్, జయపాల్, కమిటీ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత ప్రధాని 81వ జన్మదిన వేడుకలు

**ములుగు జిల్లా ఐ.ఎన్. టి. యు. సి.అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో, ఇందిరా గాంధీ విగ్రహం పరిధిలోని, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పెండం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐ. ఎన్. టి.యు. సి.జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భముగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాజీవ్‌గాంధీ 1944 ఆగష్టు 20 బొంబేలో జన్మించారు. భారతదేశం స్వాతంత్ర్యం సాధించేనాటికి ఆయన తాత ప్రధానమంత్రి అయ్యేనాటికి రాజీవ్ వయసు కేవలం 3 సంవత్సరాలు. తండ్రి ఫిరోజ్ గాంధీ పార్లమెంటు సభ్యుడు అయ్యారు. నిర్భయంగా కష్టపడి పనిచేసే పార్ల మెంటేరియన్‌గా పేరు తెచ్చుకున్నారు. 1980లో సోదరుడు సంజయ్‌గాంధీ విమాన ప్రమాదంలో మరణించడంతో పరిస్థితి మారింది. అప్పట్లో అంతర్గతంగా, బహిర్గతంగా అనేక సవాళ్ళు చుట్టుముట్టిన పరిస్థితుల్లో తల్లికి చేయూతను ఇవ్వడానికి రాజకీయాల్లో చేరవలసిందిగా రాజీవ్‌గాంధీపై వత్తిడి పెరిగింది. మొదట్లో వీటిని ప్రతిఘటించినప్పటికీ తరువాత తల వొగ్గక తప్పలేదు. తమ్ముని మృతి కారణంగా ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో రాజీవ్‌గాంధీ గెలుపొందారు అని అన్నారు. 1991, మే 21న తమిళనాడు రాష్ట్రంలోని పెరంబదూర్ ఎన్నికల ప్రచారంలో ఎల్.టి.టి.ఇ. తీవ్రవాదులు జరిపిన దాడిలో రాజీవ్ గాంధీ మరణించాడు. యావత్ దేశం అభిమానించే రాజీవ్ గాంధీ చనిపోయిన నాటినుండి మే 21 తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా ప్రకటించబడింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, గుండెబోయిన నాగలక్ష్మి కృ.చొప్పదండి వసంత, చావల ఉమాదేవి, జెట్టి సోమయ్య, పులిగుజ్జు వెంకన్న, దాసరి సుధాకర్, చింత క్రాంతి, గొంది కిరణ్, కనతల నాగేందర్, కాడబోయిన రవి, గణపాక సుధాకర్, భూక్య రాజ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జెడి మల్లంపల్లిలో దివంగత నేత కుసుమ జగదీష్ జయంతి వేడుకలు

**ములుగు, ఆగష్టు 20, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కుసుమ జగదీష్ జయంతి సందర్భంగా జేడీ మల్లంపల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మల్లంపల్లి మండల కేంద్రంలో కేక్ కట్ చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు శ్రీనివాసు మాట్లాడుతు జగదీష్ అన్న టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవం నుండి పార్టీ కోసం, తెలంగాణ ఉద్యమంలో ఏవిదంగా కష్ట పడ్డారో కార్యకర్తలకు వివరించారు. జగదీష్ అన్న ఈ సమయంలో మనతో లేకపోవటం పార్టీకి తీరని లోటు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి తల్లి తండ్రులు కుసుమ సులోచన ఆదినారాయణ మల్లంపల్లి టౌన్ అధ్యక్షుడు శ్రీధర సంతోష్, మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, మాజీ




సర్పంచ్ చంద్ర కుమార్, మండల యూత్ అధ్యక్షుడు మొర్రి రాజు యాదవ్, దేవ నగర్ మాజీ సర్పంచ్ బోరాల రాజేశ్వరరావు, సీనియర్ నాయకులు నారోజు హరినాథ్, ములుగు జిల్లా యూత్ అధికార ప్రతినిధి రేణికుంట్ల సురేష్, చిట్టి రెడ్డి శ్రీనివాసరెడ్డి మనోహర్ స్వామి, గణపతి సురేష్ రమేష్ సతీష్ మధు సందీప్ వికాస్ శంకర్ కుమార్ లు పాల్గొన్నారు.

## రెండవ ప్రమాదక హెచ్చరిక జారీ: జిల్లా కలెక్టర దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**

గోదావరి నది ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తూ ఉండడంతో జిల్లాలోని రామన్నగూడెం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరిగిందని, గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్న సందర్భంగా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏటూరునాగారం మండలం రామన్నగూడెంలో బుధ వారం ఉదయం 11 గంటలకు 15.83 మీటర్లకి చేరడంతో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాల గ్రామాల ప్రజలను ఇప్పటికే అప్రమత్తం చేసి, లోతట్టు ప్రాంతాలలో ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని వెంకటాపురం మండలంలో ఐదు కుటుంబాల వారిని, వాజేడు మండలంలో 15 కుటుంబాల వారిని, కన్నాయిగూడెం మండలంలో 33 కుటుంబాల వారిని, గోవిందరావుపేట మండలంలోని రెండు కుటుంబాల వారిని , ఏటూరునాగారం మండలంలో 50 మందిని పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అన్ని సౌకర్యాలను కల్పించా మన్నారు. జిల్లాలో 8 పునరావాస కేంద్రాలలో 75 కుటుంబాలకు చెందిన 216 మందిని ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించి సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఇప్పటికే ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామని వారితోపాటు జిల్లా పోలీసు యంత్రాంగం అధికారులు ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గోదావరి పరిసర ప్రాంతాలలో జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 7109 కు కాల్ చేయవచ్చని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.






## జలదిగ్బంధంలో వెంకటాపురం, భద్రాచలం ప్రధాన రహదారి.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాత వార్త.**

గత మూడు రోజులుగా ఏజెన్సీ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఎగువ నుండి గోదావరి కి వస్తున్న వరద ఉధృతితో వెంకటాపురం, భద్రాచలం ప్రధాన రహదారి, బోధపురం, కొండాపురం గ్రామాల మధ్య ఉన్న జెన్నెల వాగు వంతెన పై గోదావరి వరద పోటుతో వంతెన ముంపునకు గురైంది. ఈ క్రమంలో వంతెన దగ్గర వరద నీరు చేరి ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వెంకటాపురం నుండి భద్రాచలం వెళ్లే ప్రయాణికులు, ప్రజలకు, వాహనదారులు మణుగూరు మీదుగా వెళ్ళవలసిందిగా వెంకటాపురం ఎస్సై కొప్పుల. తిరుపతిరావు తెలిపారు.

## ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మహేందర్**



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మండలంలోని లింగాపూర్ శివారులో గల నందిపహాడ్ గూడెంలో బుధవారం జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ హాజరై మాట్లాడుతూ.. అటవీ హక్కుల చట్టం, ఉచిత విద్య మరియు వైద్యం పొందే హక్కుల గురించి ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అలాగే ఉచిత న్యాయం ఎలా పొందాలో వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్ మరియు ఆదివాసీ గిరిజనులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో ఇద్దరు గంజాయి రవాణా దారులు

**ప్రభాత వార్త నర్సంపేట ఆగష్టు 20:**

అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను బుధవారం నర్సంపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా ఇల్లందు ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పట్టణం లోని ద్వారక పేట రోడ్డులో అనుమానస్పదంగా కనిపించ డంతో పోలీసులు తనిఖీ చేయగా వారి వద్ద రెండు కిలోల గంజాయి లభించినట్లు సమాచారం. దీంతో వారిని పోలీసులు అరకులో చేసే విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేత

**మహాముత్తారం, ఆగష్టు 20, ప్రభాతవార్త** మండలంలోని యామన్‌పల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో బుధవారం తహశీల్దార్ దండు శ్రీనివాస్, ఎంపీడీఓ ఎం.శ్రీనివాస రావుల చేతుల మీదుగా విద్యార్థులకు నోట్, టేబుల్ బుక్స్‌లతో పాటు వివిధ రకాల క్రీడల సామాగ్రిని ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రమేష్, ఉపాధ్యాయులు ఏ.తిరుపతి, సిహెచ్. విజయ్ కుమార్, బి.భాగ్యలక్ష్మీ, డి.అరుణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ నేతకు ఘన నివాళులు

**జిల్లా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన చిరస్మరణీయ నేత**

**జెడి మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి**



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్టు 20:** ములుగు జిల్లా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన చిరస్మరణీయ దివంగత నేత కుసుమ జగదీష్ అని బిఆర్ఎస్ పార్టీ మలుగు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం దివంగత ఉద్యమ నేత కుసుమ జగదీష్ 49 వ జయంతి వేడుకలను స్థానిక బస్టాండ్ ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బడే నాగజ్యోతి హాజరై కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తల మధ్య దివంగత ఉద్యమనేత కుసుమ జగదీష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి , నూతి కృష్ణమూర్తి ,పిఎసిఎస్ చైర్మన్ కునూరు అశోక్ గౌడ్, సప్పిడి రామ్ నర్సయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య మాజీ సర్పంచ్ ఈ సం రామ్మూర్తి, మాజీ ఎంపీపీ తూరం పద్మ, బండి లక్ష్మి , కుమ్మరి చంద్రబాబు ,అ ల్లి శ్రీనివాస్, గండేపల్లి నరసయ్య, అజ్మత్ ఖాన్, జాడి భోజారావు,కావిరి చిన్ని కృష్ణ, బట్ట కొమురయ్య ,జిట్టా ఈశ్వర్ ,కొండాయి చిన్ని, ఖలీల్ ఖాన్, నాగరాజు ,కన్నాయిగూడెం మండల పార్టీ అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య, చిప్ప నాగరాజు ,వావిలాల రాంబాబు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగ కాటాపురంలో పోచమ్మల పండుగ

*మేడారం ప్రభాతవార్త ఆగస్టు 20)*



ఏజెన్సీలో అత్యంత వైభవంగా నిర్వహించె బోనాలతో పోచమ్మల పండుగను బుధవారం గౌడకులస్తులు నిర్వహించారు. శ్రావణ మాసం ముగింపు దశలో బోనాలను ఎత్తుకోవడం పూర్వకాలం నుంచి గౌడ కులస్థులకు ఆనవాయితిగ వస్తుంది. ఈక్రమంలోనె మండలంలోని కాటాపురం క్లస్టర్ లొ గౌడకాలని, ఐలాపురం,, బెస్తగుంపు,,క్రాస్ రోడ్ లోని గౌడ కులస్తులు బోనాలను ఎత్తుకుని పోచమ్మకు మొక్కులు సమర్పించారు, బోన మెత్తుకున్న మహిళలు డప్పుచప్పుళ్ళతొ పోచమ్మచుట్టు ప్రదక్షణలు చేశారు .పోచమ్మదేవతకు చీరె,సారలను మహిళలు సమర్పించారు, కోళ్లను పోతురాజుకు మొక్కారు. ఇంటిల్లిపాది సల్లంగా ఉండాలని కోడికాలును పోచమ్మ చెట్టుకు ఆనతిగా కట్టారు. మొక్కులు సమర్పించిన మహిళలు ఇళ్లలో కొత్త బట్టలు దరించి పండుగను నిర్వహించారు. మహిళలు, పిల్లలు, ఊరిలొని బొడ్డాయి,మహలక్ష్మి దేవతలకు మొదటగా సార ఆరబోసి కొబ్బరి కాయలు కొట్టెను ..,పాలకుర్తిరవి, పాలకుర్తి బాబు, పాలకుర్తి ఉపేందర్, ఇందారపు లాలయ్య, బొనగాని శ్రీనువాస్, తడకసుదాకర్, తడకసాయి, పాలకుర్తి రవి,ఇందారపు సాయి,గుండారపు సంతోష్, రంగు సత్యం పర్వతాల పార్వతి, శ్రావణ మాసం ముగింపులొ బుధ,గురు,శుక్ర వారంతొ పోచమ్మ ల, బోనాల పండుగ ముగూస్తుంది.శుక్రవారం రోజున మిగతా కులస్తులు పోచమ్మకు పండుగ చేస్తారు. కొత్తబట్టలు దరించి కోళ్లను మొక్కుకుంటారు.

## ఊరట్టంలో ముమ్మరంగ సాగు తున్న పారి శుద్యపనులు,,,!!

*మేడారం ప్రభాతవార్త ఆగస్టు 20 )*

ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి, రోడ్లపై వర్షపునీరు నిల్వలేకుండా ఉండెందుకు ఆ నీటినితొలగించెపనులు చేయిస్తున్నారు .మేడారం పక్కన గల ఊరట్టం గ్రామపంచాయితీలొ అన్నివార్డుల్లొ పారిశుధ్య పనులను చేపిస్తున్నారు. జిల్లాకలెక్టర్ ఆదేశాల మెరకు ఎంపిడి ఓ ,ఎంపి ఓ పర్యవేక్షనలొ ఈపనులు చేస్తున్నారు. ప్రజలకు సీజనల్ వ్యాదులు





ప్రబల కుండా తగుజాగ్రత్తలు తీసుకున్నారు, గ్రామపంచాయితీ కూలీలతొ పారిశుద్యపనులు చేపట్టారు. కారోబార్ నారాయణ దగ్గర ఉండి పనులు చేయించుతున్నారు. రోడ్లకు ఇరువైపుల పిచ్చిమొక్కలు లేకుండా ఏరివేయించి ట్రాక్టర్ లొవేయించి ఊరిచివరలొ స్మశాన వాటికలొ పడవేస్తున్నారు. ఊరిలోని మురికిగుంటలు నిల్వలేకుండా పూడ్చివేస్తున్నారు. అంతేకాకుండా రోడ్లవెంబడి బ్లీచింగు చల్లడం, మురికిగుంటల్లో దోమల వ్యాప్తి చెందకుండా పినాయిల్ స్ప్రె చేస్తున్నారు. ఈపనులు మూడురోజులుగా సాగుతున్నాయి. ఎంపిడి ఓ ,వసుణా వాణి, ఎంపీ ఓ శ్రీదర్ రావులు పనులను పరిశీలించి అభినందించారు. పంచాయతీ కార్యదర్శి వెంబటి ఉండిపనులను సక్రమంగా చేపిస్తున్నారు. ఊరట్టం గ్రామపంచాయితీ అదర్శంగా నిలవాలని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని అదికారులు చర్యలు చేపట్టారు.

## సిసిఎఫ్ డాక్టర్ భీమానాయక్ ఐఎఫ్ఎస్‌కు డాక్టరేట్ పట్టా ప్రదానం

**నర్సంపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త**

భద్రాద్రి సర్కిల్ వరంగల్ (సిసిఎఫ్) కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ అధికారి డాక్టర్ దారావత్ భీమా నాయక్ ఐఎఫ్ఎస్ బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. నర్సంపేట మండలంలోని ఇప్పల తండా గ్రామపంచాయతీ పరిధిలోగల లాల్ నాయక్ తండాకు చెందిన ధారావత్ లాల్ నాయక్ అంకిబాయి దంపతుల చిన్న కుమారుడు డాక్టర్ ధరావత్ భీమా నాయక్ ఐఎఫ్ఎస్ 1994లో మెకానిక్ ఇంజనీరింగ్ పూర్తి చేశాడు. అనంతరం 1996లో ప్రొడక్షన్ ఇంజనీరింగ్ లో మాస్టర్ ఆఫ్ ఇంజనీరింగ్ పూర్తి చేశాడు. అనంతరం 2004 లో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ భద్రాది సర్కిల్ వరంగల్ లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో 2017-18 విద్యా సంవత్సరం లో హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్డిలో రిజిస్ట్రేషన్ కాగా మెకానికల్ అండ్ ట్రైబల్ లాజికల్ ఇన్వెస్టిగేషన్స్ ఆఫ్ హైబ్రిడ్ కో ఎలిమిన అండ్ నానోగ్రాఫినే బేసిక్ గ్లాస్ ఫైబర్ ఎఫెక్ట్స్ కంపోసిట్స్ లో డాక్టరేట్ పూర్తి చేశాడు. ఐఎస్ ఆర్వో చైర్మన్ డాక్టర్ వి నారాయణన్, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ విద్యావేత్త కుమార్ ములగారం చేతుల మీదుగా డాక్టర్ భీమా నాయక్ డాక్టరేట్ పట్టాను బుధవారం అందుకున్నాడు. మారుమూల గిరిజన ప్రాంతం నుండి సిసిఎఫ్ గా తన బాధ్యతలను విధులను నిర్వహిస్తూ 30 సంవత్సరాల అనంతరం పూర్తి చేసిన భీమానాయక్ ను పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు తన చిన్ననాటి స్నేహితులు బుధవారం అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఏటూర్‌నాగారం వార్త

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి.

*ప్రభాతవార్త వాజేడు*



భారతదేశ ఐటీ అధ్యుడు మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 81 వ జయంతి వేడుకలు వాజేడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ దేశంలో ఐటి విప్లవానికి పునాదులు వేసి 21వ శతాబ్దంలో దేశాన్ని కొత్త దిశగా నడిపించి దిశనిర్దేశం చేశారని దేశ ప్రధానిగా ప్రతిపక్ష నేతగా యువతరంలో శక్తివంతమైన మార్పులను రాజీవ్ గాంధీ కాంక్షి ంచారని ఆయన అన్నారు ప్రపంచంతో దేశం పోటీపడేలా అడుగులు వేశారు ఆచరణలో నేటి తరానికి మార్గదర్శిగా నిలిచారన్నారు భారత్ ఏడవ ప్రధానమంత్రిగా 1984నుంచి 1989 వరకు సేవలందించారు. దేశాన్ని అంతర్జాతీయ స్థాయిలో ఎదిగేలా ఆయన కృషి చేశారని అన్నారు ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ,వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దాట్ల సీతారామరాజు, చిప్పడి వెంకటేశ్వర్లు సాధనపల్లి సుధీర్,అనుముల సంజీవ,చెన్నం శ్రీను, యాలం రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ భవనానికి స్థలం కేటాయించండి..

**తహశీల్దార్ కి పేరూరు గ్రామస్తుల వినతి..**



**ప్రభాతవార్త వాజేడు** గ్రామపంచాయతీ నూతన భవనానికి స్థలం కేటాయించాలని తహశీల్దార్ శ్రీనివాస్ కు పేరూరు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం నుండి పేరూరు గ్రామపంచాయతీకి 20 లక్షల రూపాయల నిధులు మంజూరు కాగా స్థలం లేక పనులు నిలిచిపోయాయని నూతన గ్రామపంచాయతీ భావన నిర్మాణానికి స్థలం కేటాయిస్తే గ్రామపంచాయతీ నూతన భవనం నిర్మాణం ప్రారంభ మవుతుందని వినతి పత్రంలో కోరారు. పాత భవనం శిథిలావస్థలో ఉందని వెంటనే ప్రభుత్వ స్థలం కేటాయించాలని వారు తహశీల్దార్ ని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కుర్సం సాయిబాబు, యాలం సర్వేశ్వరరావు, అట్టం రఘుపతి, తదితరులు ఉన్నారు

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**మహాముత్తారం, ఆగస్టు 20, ప్రభాతవార్త** మహాముత్తారం మండల కేంద్రంలో బుధవారం రాజీవ్ గాంధీ 81వ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పక్కల సడవలి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్, మహిళా మండల అధ్యక్షురాలు ధ్వర సాత్ సుజాత, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్, ప్రధాన కార్యదర్శి అట్టెం రమేష్, మహాముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు లింగమళ్ల రాజయ్య, మహాముత్తారం టౌన్ యూత్ అధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, వావిళ్ళ పాపయ్య, నూకల రవి, రాదారపు పోచయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు కొండ గొర్ల అశోక్, జోడే విజేందర్, గుండాల మహేందర్, బోడసాగర్, గుండు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యల సాధన కోసం ఈ నెల 23న చలో హైదరాబాద్

### ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ

*ఆగస్టు 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:పెండింగ్ సమస్యల సాధన కోసం ఈనెల 23న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని యూఎస్పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకులు చావ రవి, ఎన్ .తిరుపతి,టి. లింగారెడ్డి, అన్నారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యు.ఎస్.పి.సి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకులు చావా రవి ఎన్ తిరుపతి టీ లింగారెడ్డి మాట్లాడుతూ పెండింగ్ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ( యు.ఎస్.పి.సి) ఆధ్వర్యంలో మూడంచల పోరాట కార్యక్రమాలలో చివరిది అయిన మహా ధర్నా కార్యక్రమాన్ని హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ఈనెల 23 న జరపతలపెట్టినామని అట్టి ధర్నాను జయప్రదం చేయాలని యు ఎస్ పి సి రాష్ట్ర నాయకులు చావ రవి,టి. లింగారెడ్డి, ఎన్.తిరుపతి లు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. విలేఖరుల సమావేశంలో వారు



మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదనీ, చాలా సహనంతో సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం దృష్టికి అనేకమార్లు తీసుకువచ్చిన కూడా, మంత్రివర్గ ఉప సంఘం పేరుతో, అధికారుల కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ వస్తున్నదన్నారు.కామన్ సర్వీస్ రూల్స్ లేకుండా గత ప్రభుత్వాల వలెనే ప్రస్తుత ప్రభుత్వం కూడా తాత్సారం చేస్తున్నదనీ, దీనివలన అనేక ఖాళీలు ఏర్పడి విద్యావ్యవస్థ నిర్వీర్యమయే స్థితి రాష్ట్రంలో నెలకొని ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ, శ్రీనివాస్ రెడ్డి, టీపీటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆర్. రమేష్, జి. ఉప్పలయ్య, బి. శ్రీరామ్, తాటికాయల కుమార్, కే. శ్రీనివాస్, పి సుజన్ ప్రసాద్, ఏ. గోవిందరావు, ఏం. ఏ బాసిత్, కే భోగేశ్వర్, ఏం దామోదర్, పి మనోజ్, కే. రవిచందర్, బి రవీందర్, టీ తావు, పట్టాభి మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఫోటో కాంటెస్ట్

*ఆగస్టు 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్టాఫ్ ఫోటో జర్నలిస్టులకు నిర్వహించిన ఫోటో కాంటెస్ట్ విజేతలను న్యాయనిర్ణేతలు ప్రకటించారు. కేయూ జర్నలిజం విభాగాధిపతి సంగాని మల్లేశ్వర్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గాదె లింగమూర్తి, కేయూ పూర్వ పీఆర్వో వేదాంతం కృష్ణమాచారి లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి కాంటెస్ట్ కు వచ్చిన ఫోటోలను వడబోసి ఎంపిక చేశారు. ప్రతీ ఫోటోను క్షుణ్ణంగా పరిశీలించారు. కోడ్ నేమ్ ద్వారా ఫోటోలను ఎంపిక చేసిన తర్వాత పేర్లను ప్రకటించారు.ఉత్తమ వార్త చిత్రం విభాగంలో"జీవనవైవిధ్యం" కాప్షన్ ఫోటోకు సాక్షి దినపత్రిక స్టాఫ్ ఫోటో గ్రాఫర్ పెద్దపల్లి వరప్రసాద్ కు ప్రథమ బహుమతి గెలుపొందారు. "ఆపత్కాలం" కాప్షన్ ఫోటోకు గాను ఎతెమాద్ దినపత్రిక ఫోటోగ్రాఫర్, షర్ఫొద్దిన్ మాషూక్ కు ద్వితీయ బహుమతి,"ఆసరాసంబురం" ఫోటోకాప్షన్ ఫోటోకు గాను నమస్తే తెలంగాణ దినపత్రిక ఫోటోగ్రాఫర్ , మేరుగు ప్రతాప్ లు తృతీయ బహుమతులు గెలుపొందారు. కన్సోలేషన్ బహుమతులు 1.గోవర్ధనం వేణుగోపాల్,సాక్షి , 2.సంపెట సుధాకర్ ఆంధ్రజ్యోతి.3.పాలకుర్తి మధుఆంధ్రజ్యోతి.4.వీరగోని హరీష్ ఆంధ్రజ్యోతి.5.ఆవుల సంపత్ఈనాడు.లకు కన్సోలేషన్ బహుమతులు దక్కాయి.ఇప్పటివరకు వరంగల్ లో ఫోటో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ఎవరూ కాంపిటీషన్ పెట్టలేదని తమ కమిటీ ఫోటో జర్నలిస్టుల కోసం ఆలోచించి వారిని గౌరవించటం సముచితమని బావించి ఈ పని చేసిందని అన్నారు.ఉత్తమ న్యూస్ పిక్చర్ కు ప్రథమ బహుమతి కింద 10 వేల రూపాయల నగదు బహుమతి, శాలువా, జ్ఞాపిక, ప్రశంసాపత్రము ద్వితీయ బహుమతి కి 5,000/, తృతీయ బహుమతికి 3,000/ నగదు బహుమతులతో పాటుగా కన్సోలేషన్ బహుమతి కింద ఒక్కొక్కరికి 1000/ చెప్పిన నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసాపత్రము అందజేయడం జరుగుతుందని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారి వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, బోల్ల అమర్ లు తెలిపారు.గురువారం (21082025) ఉదయం 10:30 గంటలకు ప్రెస్ క్లబ్ లో" ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన "ఫోటో కాంపిటీషన్" విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించనున్నామని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్ లు ప్రకటించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి వైస్ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య గార్లు హాజరౌతారని గౌరవ సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు. ముఖ్య అథిధుల చేతుల మీదుగా విజేతలకు బహుమతుల ప్రదానం జరుగుతుందని

## వికాస్ నగర్ బంజారా తీజ్ ఉత్సవాలలో వెల్లువిరుస్తున్న భక్తిశ్రద్ధలు

*ఆగస్టు 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:గత ఎనిమిది రోజులుగా హనుమకొండ వికాస్ నగర్ బంజారా తీజ్ ఉత్సవాలలో భక్తిశ్రద్ధలు వెల్లువిరుస్తున్నాయి. రకరకాల ఆటలు పాటల పోటీలతో ఉత్సాహంగా బంజారా ఆడపడుచులు కుటుంబ సభ్యులు తీజ్ పండుగను నిర్వహిస్తున్నారు. తరతరాలుగా వస్తున్న బంజారా సంస్కృతి సాంప్రదాయాలు చాటి చెప్పే విధంగా తీజ్ పండుగను బంజారా ఆడపడుచులు వారి కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. బంజారా బాలికలు ఆడపడుచులు నాట్యం చేస్తూ పాటలు పాడుతూ అత్యంత వైభవంగా తీజ్ పండుగను హన్మకొండలోని వికాస్ నగర్ బంజారా తీజ్ ఉత్సాహ కమిటీ ఆధ్వర్యంలో జరుపుకుంటూ ఎనిమిది రోజులుగా



మహా అన్నదానం నిర్వహిస్తూ పలువురి మన్ననలను పొందుతున్నారు. ఈ ఉత్సవంలో పెళ్లి కానీ అమ్మాయిలు తమ భవిష్యత్తు బాగుండాలని మంచి వరుడు లభించాలని మేరామా యాడి దేవతను భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. వర్షాలు బాగా కురిసి ప్రకృతి పచ్చదనంతో పంటలు బాగా పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తీజ్ సందర్భంగా ప్రకృతిని కొలుస్తారు. నేడు వికాస్ నగర్ తీజ్ ను వడ్డేపల్లి చెరువు లో నిమజ్జనం నిర్వహించి ఈ ఉత్సవాన్ని ముగిస్తారు.

## సంఘటితమైతేనే సమస్యల పరిష్కారం

*ఆగస్టు 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:హనుమకొండ జిల్లా స్వర్ణకారుల సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బుధవారం రోజున హనుమకొండ చౌరస్తా లోని వీనస్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ నేటి గ్లోబలైజేషన్లో కులవృత్తులు, చేతివృత్తులు కనుమరుగవుత న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మల్టీ నేషనల్, మల్టీ బ్రాండింగ్ కంపెనీల కారణంగా చిన్న కుటీర పరిశ్రమలు అస్తిత్వం దెబ్బతింటోందని అన్నారు.వృత్తి కులాలు ముఖ్యంగా బీసీ కులాలు సంఘటితం కావలసిన సందర్భం ఏర్పడిందని అన్నారు. 2009 నుంచి 2023 వరకు ఎమ్మెల్యే ఉన్నంత కాలం చిరు వ్యాపారులు, కులవృత్తిదారులు, స్థానిక వ్యాపారస్తులకు అన్ని విధాల సహకరించానని వివరించారు. స్వర్ణకారుల వృత్తి ఎంతో నైపుణ్యాలతో, శ్రమ తో సమ్మిళితమైన కళా వృత్తి అని కొనియాడారు. మల్టీ నేషనల్ కంపెనీల కారణంగా స్వర్ణకారుల జీవనం, వ్యాపారం గడవడం ఇబ్బంది అవుతుందని తెలిపారు. ఈ ప్రతికూల పరిస్థితుల్లో స్వర్ణకారులు అందరూ సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో రాఘవా చారి, వెంకట స్వామి, సత్యానారాయణ, పెంటయ్య చారి, ఈశ్వర ప్రసాద్, కమలాకర్, కోటేశ్వర్ రావు, రాజేందర్, కృష్ణమాచారి, రమేష్, శ్రీనివాస్ చారి, జయ సేన, చక్రపాణి, భిక్షపతి, రవీంద్ర, జగన్, జయసాగర్ తదితరులు పాల్గొన్నారు.



## డైట్ కాలేజీలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వైకల్య స్థాయి నిర్ధారణ పరీక్షలు

*ప్రభాత వార్త విద్యా విభాగం హన్మకొండ ఆగష్టు 20*

:జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష మరియు భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో, జిల్లా లోని ప్రత్యేక ఉపాధ్యాయుల చేత గుర్తించబడిన ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వైకల్య స్థాయి నిర్ధారణ పరీక్షలు ఆగష్టు 23న ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణా సంస్థ, హన్మకొండ లో నిర్వహిస్తారని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి వాసంతి తెలియ చేసారు. అర్హత కలిగిన ప్రత్యేక అవసరాలు గల పిల్లలు వారివెంట రెండు పాసుపోర్టు సైజు ఫోటోలు, రాష్ట్ర ప్రభుత్వం జారిచేసిన 40!! వైకల్యము కలిగినటువంటి నిర్ధారణ ధ్రువ పత్రం, లేదా ప్రభుత్వ వైద్యుడి చ్చిన సదరం ధ్రువపత్రం మీద ప్రధానోపాధ్యాయులు లేదా మండల విద్యాధికారి సంతకం చేసిన కాపీ, ఆదాయ ధ్రువీకరణ పత్రం లేదా రేషన్ కార్డు, ఆధార్ కార్డు మరియు యూనివర్సల్ డిశబిలిటీ ఐ డి వంటి ధ్రువపత్రాలు తీసుకుని రావాలని కోరారు. ప్రతీ విద్యార్థి వెంట వారి సంరక్షకులు రావాలని సూచించారు. ఈ క్యాంపు నందు భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ ఎంపిక చేసిన వైద్య బృందం పాల్గొంటుందని, ప్రత్యేక అవసరాలు గల పిల్లల యొక్క శారీరక, మానసిక, దృష్టి, వినికిడి, మాట్లాడటంలో గల లోపాలను తెలుసుకొని వారికి అవసరం అయిన ప్రత్యేక పరికరాలు అందచేయడం జరుగుతుందని చెప్పారు.ఇంకా అదనపు సమాచారం కోసం జిల్లా సమ్మిళితవిద్యసమన్వయకర్త బద్దం సు దర్శన్ రెడ్డి 9603672289 ను సంప్రదించగలరు.

## ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకై దరఖాస్తుల ఆహ్వానం

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగష్టు 20 :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని డా. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఇచ్చే ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకై దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారిణి డిఇఒ శ్రీమతి వాసంతి తెలిపారు. పి జి హెచ్ ఎం లు, ఎంఈఓ లు, డైట్, సిటీఈ కళాశాలల అధ్యాపకులు, అన్ని మేనేజ్మెంట్లలోని స్కూల్ అసిస్టెంట్లు, ఎస్ జి టి లు తమ తమ రెండు సెట్ల ప్రొఫైల్లతో 21వ ఆగస్టులోగా హనుమకొండ డిఇఒ ఆఫీసులో సమర్పించాలని సూచించారు

## దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా రాజీవ్ గాంధీ

*పరకాల ఆగస్ట్ 20 (ప్రభాత వార్త)*

దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా రాజీవ్ గాంధీ నిలిచిపోయారని కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు భారత రత్నా స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మొక్కలను నాటి ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. యువతను 18 ఏళ్ల వయసులో ఓటు హక్కు కల్పించి యువతను రాజకీయాలలో చురుగ్గా పాల్గొనేలా చేసిన సంస్కరణకర్త అని, ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన పాలనదక్షులు అని,జాతీయ విద్య విధానం అమలు చేసి దేశాన్ని ముందుకు నడిపిన విద్యావేత్త అని కొనియాడారు. 40 ఏళ్ల వయసులోనే దేశానికి ప్రధాని అయిన గొప్ప నేత అని, దేశ మొదటి ప్రధాని నెహ్రూ మనుమడిల,ఏకైక మహిళ ప్రధాని ఇందిరా గాంధీ పెద్ద కుమారుడిగా గొప్ప పేరు ఆయనకు ఉంది అని అన్నారు

## బీసీలపై కాంగ్రెస్ కపట ప్రేమ

*ఐనవోలు,ప్రభాతవార్త*

బీసీలకు న్యాయం చేస్తామని చెప్తూనే కాంగ్రెస్ పార్టీ ఇండి యా కూటమి దేశంలోనే అ త్యున్నత ఉప రాష్ట్రపతి ప దవికి బీసీ సామాజిక వర్గానికి చెందిన వారికి కాకుండా ఓసి అభ్యర్థిని ప్రకటించడంతో కాంగ్రె స్ పాలకులు రాజకీయ పబ్బం కోసం బీసీలపై చూపెడుతున్న కపట ప్రేమ తేటతెల్లమైందని ఐ నవోలు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మాదాసు ప్రణయ్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ ఉప రాష్ట్రపతి పదవికి భారతీ య జనతా పార్టీ ఎన్డీఏ తరపు న బీసీ సామాజిక వర్గానికి చెం దిన సిపి రాధాకృష్ణను ప్రకటిం చగా బీసీ బిడ్డ పోటీగా కాంగ్రెస్ ఇండియా కూటమి ఓసి అభ్య ర్థి పేరు ఖరారు చేయడంతో బీ సీలపై వారికి ఉన్నది కేవలం కపట ప్రేమేనని స్పష్టంగా కనిపి స్తుందన్నారు.ఢిల్లీ వేదికగా ప్రగ ల్భాలు పలికిన కాంగ్రెస్ పాలకు ల మాటలు కేవలం గల్లీలకు మాత్రమే పరిమితమని బీసీ రిజర్వేషన్ పేరుతో రాజకీ యంగా కాలయాపన చేస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యద ర్శులు పొన్నాల రాజు, మద్ది రవితేజ,విక్రమ్,వెంకటేష్ త దితరులు పాల్గొన్నారు.

# ఆదాయాన్ని పెంపొందించే ఏర్పాట్లపై దృష్టి సారించండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



పట్టణ సమాఖ్య లు ఆదాయాన్ని పెంపొందించే యూనిట్ ల ఏర్పాటు పై దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. బుధవారం నగర పరిధిలోని భీమారం లోని కమ్యూనిటీ రిసోర్స్ సెంటర్ లో మెప్మా ఆధ్వర్యం లో నిర్వహించిన రుద్రమ దేవి టి ఎల్ ఎఫ్ నెల వారి సమావేశానికి కమిషనర్ హాజరై సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ సమాఖ్య లు రెగ్యులర్ గా సమావేశాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు పొదుపులు సక్రమంగా నిర్వహించాలని లోన్లకు సంబంధించి రీ పేమెంట్లు గడువులోగా చెల్లించాలని లావా దేవీలకు చెందిన బుక్స్ ను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని నగరంలో 13 టిఎల్ఎఫ్ యూనిట్లు ఉన్నాయని ఆదాయాన్ని పెంపొందించే విధంగా ప్రతి టిఎల్ఎఫ్ ఒక పెద్ద యూనిట్ ను ఏర్పాటు చేయాలని గతంలో తాను కాగజ్ నగర్ లో అదనపు కలెక్టర్ గా విధులు నిర్వహించే క్రమం లో సమాఖ్య లు 150 మంది కూర్చునే విధం గా సౌకర్యవంతం గా ఉండే థియేటర్ ను నిర్మించారని గుర్తు చేసిన కమిషనర్ నగరం లో చాలా ఫంక్షన్ హాల్ లు ఉన్నాయని అందుకు అనుగుణం గా ఈవెంట్ మేనేజ్మెంట్ ను ప్లాన్ చేస్తే లాభసాటిగా ఉంటుందని ఆ దిశగా సమాఖ్యలు ఆలోచించి ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం టి ఎల్ ఎఫ్ సభ్యురాళ్ళు కమిషనర్ ను శాలువాతో సత్కరించారు. టి ఎం సి లు రమేష్ ,వెంకట్ రెడ్డి కమ్యూనిటీ ఆర్గనైజర్ లు సకినాల రమేష్ సునీల్ తో పాటు రుద్రమాదేవి పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రజని ఆర్ పి లు ఓ బి లు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సక్రమ పంపిణీకి చర్యలు తీసుకోవాలి

**జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు:**

**జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు కేటాయింపు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ బ్యూరో ,20 ఆగస్టు, ప్రభాత వార్త



వరంగల జిల్లాల్లో యూరియాకు ఎలాంటి కొరత లేదని, యూరియా సక్రమ పంపిణీకి ప్రణాళిక బద్ధంగాచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారజిల్లా అధికారులు, వ్యవసాయ అధికారులు, ఎరువుల కంపెనీల ప్రతినిధులు, డీలర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియాను జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు అవసరం మేరకు కేటాయించడం జరిగిందన్నారు. యూరియా సక్రమంగా పంపిణీలో వివిధ ఎరువుల కంపెనీల ప్రతినిధులు, ఎరువుల డీలర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు. రెవెన్యూ పోలీస్ వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో సక్రమ పంపిణీ జరిగేలా చూడాలని, పంపిణీలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ముఖ్యంగా వ్యవసాయ అధికారులపై గురుతరమైన బాధ్యత ఉందన్నారు. ఉన్న యూరియా నిల్వలను నిజాయితీగా అవసరం ఉన్న రైతులకే పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు అనవసరంగా యూరియాను నిల్వ ఉంచుకో వద్దని అవసరం ఉంటేనే యూరియాను తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కేంద్రాల వద్ద ఎక్కువమంది రైతులు గుమ్మి గుడి ఉండకుండా ప్రణాళిక బద్ధంగా ప్రతిరోజు ప్రతి మండలంలో 3 గ్రామాల రైతులకు యూరియా అందించేలా ముందస్తుగా టోకెన్లు అందజేసి, యూరియా పంపిణీ సమయంలో రైతులకు పంటల ఆరోగ్య దీపిక కార్డులలో పంపిణీ చేసిన యూరియా వివరాలు నమోదు చేయాలన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాల వద్ద ఎక్కువమంది రైతులు వస్తున్న నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ ద్వారా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.యూరియాకు బదులు నానో యూరియా యొక్క ప్రాముఖ్యతను వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అందుకుగాను వివిధ ఎరువుల కంపెనీల ప్రతినిధులు, జిల్లాలోని 650 డీలర్ల వద్ద నానో యూరియా అందుబాటులో ఉంచుకుంటూ రైతులకు అవగాహన కల్పిస్తూ వినియోగించేలా ప్రోత్సహించాలన్నారుప్రగతిశీల రైతులకు నానో యూరియా లాభాల గురించి వివరిస్తూ వారి ద్వారా సామాన్య రైతులలో నానో యూరియా వాడకం పై చైతన్యం కల్పించాలన్నారు.యూరియా సక్రమ సరఫరా లో భాగంగా అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యంగా యూరియా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డి సి ఓ నీరజ, డిపిఓ కల్పన, డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, వివిధ ఎరువుల కంపెనీల ప్రతినిధులు, ఎరువుల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# అగర్తల మైసమ్మ ఆలయానికి పూర్వ వైభవం

**గంగపుత్రుల ఆధ్వర్యంలో పునః ప్రతిష్ఠ**

**శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు**

వరంగల్ క్రైం ఆగస్టు20 ప్రభాతవార్త



ఖిలా వరంగల్ మండలం పడమరకోట అగర్త సామ్రాజ్యంలో స్థాపించిన కట్ట మైసమ్మ ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. గంగపుత్రుల ఆధ్వర్యంలో శ్రావణ మాసం పురస్కరించుకొని ఆలయాన్ని పునః ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా గంగపుత్రుల నాయకులు మాట్లాడుతూ అగర్తల రాజ్యంలో నిత్యం పూజలు అందుకున్న మైసమ్మ ఆలయం అభివృద్ధికి నోచుకోక పోవడం అత్యంత బాధాకారం అన్నారు. ఆ కాలంలో రాజులూ యుద్ధాలకు వెళ్లేముందు కట్ట మైసమ్మకు బలులు ఇచ్చే ఆన్నావాయితీ ఉందని ఇప్పటికీ చరిత్ర చెబుతుందని అన్నారు. ఖిలా వరంగల్ కోటలో ఇలాంటి పురాతనమైన శివాలయాలు, అమ్మవారి ఆలయాలు, ఎన్నో ఉన్నాయని వాటిని ప్రభుత్వం చొరవ తీసుకుని అభివృద్ధి చేసి స్థానిక ప్రజలకు భక్తులకు అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా కాకతీయుల కోట అభివృద్ధికి నోచుకోవడం లేదని పురావాస్తు శాఖ శిథిలావస్థకు చేరిన ఆలయాలను గుర్తించి అభివృద్ధి చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రంలో అనుమాస కుమారస్వామి, అనుమాస సత్యనారాయణ, గుడిబోయిన గణేష్, బైరి బాలరాజు, బైరి సతీష్, గుడిబోయిన రామకృష్ణ, బైరి సురేష్, తదితరుల గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# ఆత్మహత్యయత్నానికి పాల్పడిన యువకుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**అధికార పార్టీ నాయకుల వేధింపులు తట్టుకోలేక**

**యువకుడి పోలీస్ స్టేషన్లో ఆత్మహత్యయత్నం**

**అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హామీ.**

నడికూడ, ఆగష్టు 20,ప్రభాతవార్త :



అధికార పార్టీ నాయకుల వేధింపులు తట్టులేక తాళ్ల శ్యామ్ రాజు అనే యువకుడు తనను కాపాడాలని పరకాల పోలీస్ స్టేషన్ లో పోలీసు అధికారుల ముందు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని తనకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ఆయన ఇంటికి వెళ్లి శ్యామ్ రాజును పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆత్మహత్యాయత్నానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, మీకు అండగా నేను ఉంటానని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.మాజీ ఎమ్మెల్యేగారి వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో ఉన్నఆరోగ్య కేంద్రం, ఇందిరమ్మ ఇండ్లు, కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆరోగ్య కేంద్రం, లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల తో పాటు, కేజీబీవీ పాఠశాలలో మరియు తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆరోగ్య కేంద్రంలో పలు రికార్డులను పరిశీలించి ప్రజలకు హాస్పటల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థిని విద్యార్థులను సమస్యల పట్ల అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి దరఖాస్తుల పై ఆరా తీసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ ప్రసాదరావు ఎంపీడీవో , ఎన్ విజయకుమార్ తోపాటు సంబంధిత అధికారులు కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ అనితాదేవి సెక్రటరీ శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శాంతి.. భక్తి వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకుందాం

**- డీసీపీ బి.రాజమహేంద్రనాయక్**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

వరంగల్ కమిషనరేట్ వెస్ట్‌జోన్ పరిధిలో గణేష్ నవరాత్రుల సందడికి రంగం సిద్ధమవుతోంది.... ఈసందర్భంగా వినాయక మండపాల ఏర్పాట్లు జోరందుకున్నాయి.... అయితే ఉత్సవాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాంతియుతంగా సాగేందుకు పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని వెస్ట్‌జోన్ డీసీపీ బి.రాజమహేంద్ర నాయక్ బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. కాగా, మండపాలు ఏర్పాటు చేసేముందు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి పొందాలని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం తెలంగాణ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెబ్‌సైట్‌లో ప్రతిమఎత్తు, మండపస్థలం, నిమజ్జనం తేదీ తదితర వివరాలను నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఆపై సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులు ఆన్‌లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారని తెలిపారు.

**– భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు..:**

భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు డీసీపీ తెలిపారు. ఈసందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మండపాలను ఏర్పాటుచేయాలని, విద్యుత్ కనెక్షన్‌ను శాఖ అనుమతితోనే పొందాలని,







షార్ట్‌సర్క్యూట్‌ల నివారణకు నాణ్యమైన వైరింగ్ తప్పని సరి అన్నారు. మండపాల్లో 24గంటల వాలంటీర్ డ్యూటీ తప్పనిసరి అని, భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు, వాలంటీర్లను ఏర్పాటు చేయాలని, అగ్నిప్రమాదాల నివారణకు నీటి బకెట్లు, ఇసుక బకెట్లు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా తక్కువ శబ్ధంతోనే స్పీకర్లను వినియోగించాలని, రాత్రి పదిగంటల తరువాత వాటి వాడకం పూర్తిగా నిషేదించినట్లు తెలిపారు. మండపాల్లో డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని ఆయన హెచ్చరించారు.

**– నిషేధిత కార్యక్రమాలు.. అప్రమత్తత అవసరం..:**

మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, లక్కీడ్రాలు నిర్వహించడం, అసభ్యకర నృత్యాలు, ఇతర మతాలను కించపరిచే ప్రసంగాలు లేదా పాటలు పూర్తిగా నిషేధమని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రతీ మండపంలో కమిటీ వివరాలు, బాధ్యులు, ఫోన్ నంబర్లు ఉన్న ఫ్లెక్సీలు ఉండాలని, పాయింట్ బుక్ తప్పనిసరిగా నిర్వహించుకోవాలని డీసీపీ సూచించారు. పోలీసులు తనిఖీ చేసినప్పుడు అందులో రాసి సంతకం చేస్తారని వివరించారు. మండపాల్లో ఏదైనా అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు కనబడితే వెంటనే డయల్ వంద లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

గణేష్ నవరాత్రులు శాంతియుతంగా, భక్తిశ్రద్దలతో సాగేందుకు నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలి. వినాయకుని ఆశీస్సులతో ఈ పండుగ అందరికి శుభకరంగా జరగాలని కోరుకుంటున్నట్లు వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ తెలిపారు.




## డాక్టరేట్ సాధించిన బుర్ర అపర్ణ

**జనగామ రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త :**

జనగామ మండలం ఓబుల్ కేశ్వపురం గ్రామానికి చెందిన బుర్ర శంకరయ్యగౌడ్–లక్ష్మీ దంపతుల కుమార్తె బుర్ర అపర్ణ ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 84వ స్నాతకోత్సవంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ నారాయణన్, ఉస్మానియా యూనివర్సిటీ విసి చేతుల మీదగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. కడు పేదరికంలో పుట్టిన అపర్ణ చాలా కష్టపడుతూ చదువుతూ చాలా కష్టమైన భౌతికశాస్త్రంలో డాక్టరేట్ సాధించడం మహిళగా గర్వకారణం. డిగ్రీవరకు జనగామలో చదివిన అపర్ణ పీజీ ఉస్మానియా యూనివర్సిటీలో సీటుసాధించి పీహెచ్డీకి కూడా ఉస్మానియా యూనివర్సిటీలో సీటుసాధించి అక్కడే డాక్టరేట్ పట్టానందుకుంది. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ మహమ్మద్ కలీం అహ్మద్ జెలీలి సారథ్యంలో నానోఫెరైట్‌పై చేసిన పరిశోధన గాను ఈమె డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ప్రస్తుతం హైదరాబాదులోని కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా భౌతికశాస్త్ర విభాగంలో పనిచేస్తున్నారు.

## విద్యార్థులకు యూనిఫాం వితరణ

**బచ్చన్నపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త :**



బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఉన్నటువంటి మండలపరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు బచ్చన్నపేట బిజెపి మండలఅధ్యక్షులు బంగారు మహేష్, వారి స్నేహితులు కన్నెఅశోక్, కుక్కలకిషన్ కలిసి విద్యార్థులకు రూ.75వేల విలువైన యూనిఫామ్, షూ,మొత్తం విద్యార్థులు 130మంది విద్యార్థులకు యూనిఫామ్, షూ, అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మేం చదువుకున్నటువంటి పాఠశాలలో విద్యార్థులకు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు చదువుకొని గ్రామంలో ఉన్నటువంటి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అలాగే ప్రతి తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలు కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని వారు కోరారు.

## రోడ్డు మరమ్మతులు చేయించిన రంగు రమేష్‌గౌడ్

**చిల్పూర్, ఆగస్టు 20 ప్రభాతవార్త :**



చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో బోనాల పండుగ నిర్వహించారు. పోచమ్మగుడి దగ్గరకు బోనాలతో గ్రామమహిళలు అందరూ వెళ్ళేదారి వర్షాలతో రోడ్లు కయ్యలు కోసి ప్రమాదకరంగా ఉన్నందున గ్రామప్రజల విజ్ఞప్తి మేరకు రంగు రమేష్ గౌడ్‌కి తెలుపగా తన స్వంతఖర్చుల తో తాత్కాలిక మరమ్మతులు చేపట్టి మొరంకొట్టించి రోడ్లు చదును చేయించారు. ఈ కార్యక్రమంలో పల్లపు శ్రీనివాస్, పిట్టల రాకేష్, రంగు సతీష్, బండి యాదగిరి, పిట్టల పెద్ద రాజయ్య, బస్వరాజులు రాజు, వెంకన్న, కొమురయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాలువల మరమ్మతుకు నిధులు మంజూరు

**- పరిశీలించిన ఇరిగేషన్ ఈఈ మంగీలాల్**

**బచ్చన్నపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త :**



బచ్చన్నపేట మండలంలోని బండ నాగారం గ్రామం నుంచి దేవాదుల కాలువ పైపులైన్ మరమ్మతుకు నిధులు మంజూరైనట్లు ఇరిగేషన్ ఈఈ మంగీలాల్ తెలిపారు. అందులో భాగంగానే బండనాగారం గ్రామం కాలువ నుంచి కొడవటూరు గ్రామంలోని ఊర చెరువులోకి గోదావరి జలాలు తరలించేందుకు గాను కాల్వమరమ్మత్తు కోసం ప్రభుత్వం రూ. 10.35లక్షలు మంజూరు చేయించిందన్నారు. కాల్వ మరమ్మతు చేయించెందుకుగాను సర్వే చేపట్టి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కాల్వ పనులు పూర్తయితే ఊర చెరువులోకి గోదావరి జలాలు సులభంగా వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. కొడవటూరు చెరువుతోపాటు బచ్చన్నపేట తాళ్లచెరువు, చింతలకుంట, గుడి చెరువు నిండే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో డిఈ శ్రావణ్, ఏఈ వెంకన్న, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, నీల శ్రీనివాస్, మిలానాపురం కనకయ్య, వంగపల్లి శేఖర్‌రెడ్డి, కరికె కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ కిట్ బహుకరించిన గంగం సతీష్‌రెడ్డి

**బచ్చన్నపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



బచ్చన్నపేట మండలం కొడవటూరు గ్రామ యూత్ క్రికెట్ అభిమానులకు గ్రామ తాజా మాజీ సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి క్రికెట్ కిట్ అందించారు. ఈసందర్భంగా యూత్ సభ్యులు సతీష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మేక చిరంజీవి, తడకపల్లి గణేష్, దండుగుల అశోక్, దండుగుల విష్ణు, మేక స్వామి, మల్లం అజయ్, గుజ్జుక బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

**బచ్చన్నపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త :**




పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలని, స్కాలర్షిప్‌లతో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు అందరికీ ఇవ్వాలని, ఈనెల 22 జరగబోయే ఫిజు దీక్ష ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ పిలుపునిచ్చారు. బచ్చన్నపేట మండల ప్రజాసంఘాల కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ముఖ్యనాయకుల సమావేశం మండల కార్యదర్శి దండుగల మురళీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో గతఆరేళ్ల నుండి పెండింగ్ ఉన్న 8వేల కోట్లు, స్కాలర్ షిప్స్ ఫీజురియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ గత పాలకుల నిర్లక్ష్యంను విమర్శించి అధికారంలోకి వచ్చాక బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 13లక్షల మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్ళాలంటే సర్టిఫికేట్స్ కోసం కాలేజీలు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయకుంటే ఎక్కడికక్కడ ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. నాయకులు అఖిల్, రాకేష్, నిఖిల్, కమల్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనం అందించాలి

**నర్మెట, ఆగస్టు 20 ప్రభాతవార్త :**



మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనినర్మెట తహసిల్దార్ మొహసిన్ ముజుతాబా అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాన్ని బుధవారం తనిఖీ చేసిన తహసిలానదర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. వంటగది సరుకులు నిలువ చేయుగది, నిత్యవసర సరుకులను, వండిన పదార్థాలను, హాజరు పట్టికను, స్టాక్ రిజిస్టర్ను పరిశీలించారు. బాలికల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. ఆయన వెంట ఏఎన్ఎం ఇస్లావత్, సౌమ్య, సిబ్బంది అబ్బయ్య, జ్యోతి, కళ్యాణి, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల రాస్తారోకో

**-అధికార పార్టీ నాయకులకే విక్రయిస్తున్నారని అధికారులపై రైతుల ధ్వజం**

**-రైతులకు సంఘీభావంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది**

ఖానాపురం, ఆగస్టు 20, ప్రభాతవార్త

మండలంలోని బుధరావుపేట గ్రామంలో దాదాపు మూడు గంటల పాటు రైతులు యూరియా కోసం నర్సంపేట మహబూబాబాద్ నేషనల్ హైవే 365 పై ధర్నా చేపట్టారు. ఉదయం 3గంటల నుంచి యూరియా కోసం లైన్లో నిలబడిన రైతులకు యూరియా అయిపోయిందని అధికారులు చెప్పడంతో ఆగ్రహంతో రైతులు జాతీయ రహదారిపై ధర్నాను నిర్వహించారు. రైతులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి రోడ్డుపై బైఠాయించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తెల్లవారు జామునుండే రైతులు యూరియా కోసం లైన్లో నిలబడి సొమ్మసిల్లి పడిపోతున్నా కూడా వారిని కనీసం పట్టించుకున్న నాథుడే



కరువయ్యాడని అన్నారు. రైతులకు కనీసం యూరియా కూడా అందించని పరిస్థితిలో ప్రభుత్వం ఉందంటే ఇక వీరు రాష్ట్రాన్ని ఏం పాలిస్తారని అన్నారు. యూరియా కోసం ఇన్ని ఇబ్బందులు గురవుతున్నా కూడా శాసన సభ్యులు కానీ మంత్రులు కాని ఈ సమస్యపై మాట్లాడకపోవడం దురదృష్టకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు లైన్లో నిలబడకపోయినా కూడా వారికి యూరియా ఎక్కడి నుండి వస్తుందని ప్రశ్నించారు. కొందరు అధికార పార్టీ నాయకులు అధికారులతో కుమ్మక్కై యూరియాను దొంగదారి గుండా వారి ఇండ్లల్లోకి చేరుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ఈ రైతులకు కష్టాలు మొదలవుతాయని మరోసారి నిరూపించాలని అన్నారు. జిల్లాలో యూరియా సమస్య తీవ్రంగా ఉన్నా కూడా అధికారులతో ఎందుకు సమీక్షా సమావేశాలు నిర్వహించడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్లు పట్టించుకుంటుంది తప్పా రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని కేసీఆర్ హయాంలోనే రైతులు రాజుల్లాగా బ్రతికారని అన్నారు. రైతులకు రెండు మూడు రోజుల్లో యూరియాను అందించనట్లయితే బిఆర్ఎస్ ప్రభుత్వం వారికి అండగా నిలుచుంటుందని అన్నారు. రోడ్డుపై ధర్నా చేస్తుండటంతో వాహనాలు పెద్ద ఎత్తున ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. అక్కడికి చేరుకున్న ఎస్ఐ రఘుపతి వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని పెద్దికి తెలుపగా ధర్నాను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, బుధరావుపేట మాజీ సర్పంచ్ ప్రవీణ్, కొడ్తిమాట్ మాజీ సర్పంచ్ సుమన్, నాజీతండా మాజీ సర్పంచ్ బాలకిషన్‌తో పాటు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

### యూరియా కొరత కేంద్రం నిర్లక్ష్యం వల్లే

ఖానాపురం, ఆగస్టు 20, ప్రభాతవార్త



యూరియా కొరత కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఏర్పడిందని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొంత మంది ప్రతిపక్ష నాయకులు యూరియా కొరత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని ప్రచారం చేస్తున్నారని కేంద్రం నిర్లక్ష్యం వల్లే యూరియా కొరత ఏర్పడిందని వారు తెలుసుకోవాలని అన్నారు. యూరియా కొరత తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. యూరియా ఇప్పటి వరకు గత సంవత్సరం అందించిన దానికంటే కూడా మూడు వేల బస్తాలు అధికంగానే అందించామని అన్నారు. మాజీ శాసన సభ్యులు రైతులను రెచ్చగొట్టి దర్నాలు చేయించడం సబబు కాదని అన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. యూరియా కొరత అన్ని రాష్ట్రాల్లో ఉందని ఒక్క తెలంగాణ రాష్ట్రంలో లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రటరి మోడెం ఎల్లగౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వేములపల్లి వెంకటప్రసాద్, సాగర్, ఎస్‌కె లాల్‌సాబ్, ఇరుకు ప్రభాకర్, రాములు, ముస్తఫాతో పాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

### నల్లబెల్లి ఆటో యూనియాన్ అధ్యక్షునిగా ప్రశాంత్

నల్లబెల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త



నల్లబెల్లి తెలంగాణ ఆటో యూనియాన్ అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన రెడ్డి ప్రాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు బస్వరాజుల శ్రీను పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆటో యూనియాన్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షునిగా బస్వరాజుల శ్రీను ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. మండల అధ్యక్షునిగా రెడ్డి ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా కామెర శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా నద్దునూరి మహేందర్, కోశాధికారిగా సామల సారంగం, సహాయ కార్యదర్శిగా మద్రి ఐలయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. తమపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన తోటి ఆటో మిత్రులకు ధన్యావాదాలు తెలియజేసే యడంతో పాటు ఆటో యూనియన్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడంతో పాటు కృషి చేస్తామని నూతన కమిటీ పేర్కొంది.

### బాలికల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

చెన్నారావుపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త

గురుకుల బాలికల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ అన్నారు. నారిమహిళా ఆరోగ్య సంకల్పం కార్యక్రమంలో భాగంగా చెన్నారావుపేటలోని కస్తూర్బా పాఠశాల సోషల్ వెల్ఫేర్ గురుకులంలో బుధవారం బాలికలకు శానిటరి ప్యాడ్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఆరోగ్యం ఎంతో ముఖ్యమన్నారు. వారికి నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తూ వారి సంక్షేమానికి పాటుపడుతున్నామన్నారు. వారు ఆరోగ్యంగా ఉంటేనే చదువుల్లో రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపాల్ జ్యోతి, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూటి పావని, జిల్లా కార్యదర్శి పద్మాబాయి, మమత, జ్యోతి, సునిత, శిరీష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



### యోగా దైనందిన జీవితంలో భాగం

నర్సంపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త



యోగా ప్రతి వ్యక్తి దైనందిన జీవితంలో భాగమని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేటలో యోగాపై సర్టిఫికెట్ కోర్సు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో యోగాలో 30 రోజుల సర్టిఫికెట్ కోర్సు ను యోగ అభ్యాసకులు ఎస్ కమలాకర్ గారి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మల్లం నవీన్ మాట్లాడుతూ యోగా దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని ప్రపంచ దేశాలన్నీ కూడా యోగ పై మక్కువ పెంచుకుంటున్నాయని ప్రాచ్య, పాశ్చాత్య అనే తేడా లేకుండా ప్రతి దేశం యోగా యొక్క ఉపయోగాలను తెలుసుకొని తమ జీవన గమనంలో యోగాని కూడా భాగం చేసుకున్నారని, విద్యార్థులు కూడా యోగ యొక్క ప్రయోజనాలు తెలుసుకొని ప్రతిరోజు యోగాసనాలు, ధ్యానము కొరకు తప్పనిసరిగా సమయం కేటాయించాలన్నారు. ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని ఆరోగ్యంతో పాటు సర్టిఫికెట్ను పొందవచ్చు అన్నారు. రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి యోగ అభ్యాసకులు ఎస్. కమలాకర్ మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా శరీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండడానికి యోగ ఎంతో మేలు చేస్తుందని ముఖ్యంగా విద్యార్థులకు మానసిక ఏకాగ్రతకు శారీరక దృఢత్వానికి అందివ్వడానికే ఈ కోర్సు ను ప్రారంభిస్తున్నట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బైరి సత్యనారాయణ, అకాడమిక్ కోఆర్డినేటర్, డాక్టర్ కందాల సత్యనారాయణ, స్టాఫ్ సెక్రటరీ ఎంఎంకె రహీముద్దీన్, డాక్టర్ ఎం సోమయ్య, డాక్టర్ రాజీరు, డాక్టర్ సంధ్య, రజిత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### దొంతి అవియుక్త్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నల్లబెల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త

నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి తనయుడు యువనేత దొంతి అవియుక్త్ రెడ్డిని ఉన్నత చదువులకు విదేశాలకు వెళ్తున్న సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

### ఓయూ 84 వ స్నాతకోత్సవంలో పట్టా పొందిన డా.రుక్సానా

ఖానాపురం, ఆగస్టు 20, ప్రభాతవార్త

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఈ నెల 19 వ తేదీన జరిగిన 84 వ స్నాతకోత్సవంలో ఖానాపురం మండలం ధర్మారావుపేట గ్రామానికి చెందిన డాక్టర్ రుక్సానా మహమ్మద్ వాణిజ్య శాస్త్ర విభాగంలో పీహెచ్డీ అవార్డును ఓయు కులపతి, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ, భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం చైర్మన్ డాక్టర్ నారాయణన్, ఓయు ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్‌ల చేతుల మీదగా అందుకున్నారు. డాక్టర్ రుక్సానా మహమ్మద్ నర్సంపేట డిగ్రీ కళాశాలలో డిగ్రీ చేసి, ఉస్మానియా యూనివర్సిటీ కళాశాలలో పీజీ పూర్తి చేసి, జాతీయ అర్హత పరీక్ష లో అర్హత సాధించారు. తదనంతరం యూనివర్సిటీ అత్యున్నత స్థాయి పిహెచ్డీ పూర్తిచేశారు ఆమె చిన్ననాటి నుండి చదువుల్లో అనేక అవార్డులు రివార్డులు అందుకోవడంతో పాటు చిత్రలేఖనం, కవిత్వాల రచనలో కూడా రాణిస్తున్నారు. తనలాంటి విద్యార్థులకు మార్గదర్శనం చేయాలనే లక్ష్యంతో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా 2013లో నాటి ఏపీపీఎస్సీ రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నియమితులయ్యారు. తదనంతర బదిలీ ప్రక్రియలో ప్రస్తుతం భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధులు నిర్వహిస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె అత్యున్నతమైన విద్యను అభ్యసించి విశ్వ విద్యాలయ స్థాయిలో మంచి గుర్తింపు పొందటం పట్ల గ్రామంలోని ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సురక్షిత ప్రాంతాలకు తరలించండి

**-ప్రభుత్వాన్ని, అధికారులను వేడుకున్న భూనిర్వాసితులు**

**-పోస్ట్‌కార్డులతో సిఎం కార్యాలయానికి పోస్ట్ చేసిన నిర్వాసితులు**



**మల్హర్‌రావు, ఆగష్టు 20, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామపంచాయతీ పరిధిలో గల కాపురం గ్రామంలో టీఎస్ జెన్కో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపరితల బొగ్గు గనులలో సర్వం కోల్పోయి భూ నిర్వాసితులుగా మారి డేంజర్ జోన్‌లో నివసిస్తున్న తమని సురక్షి త ప్రాంతాలకు తరలించాలని కోరుతూ తాడిచర్ల, కాపురం గ్రామాల జెన్కో భూనిర్వాసిత హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసారపు రవి ఆధ్వర్యంలో భూ నిర్వాసితులు పోస్ట్ కార్డుల కార్యక్రమాన్ని చేపట్టారు. వాయు కాలుష్యం దుమ్ము ధూళితో 8 సంవత్సరాల నుండి నరకం అనుభవిస్తున్న తమని వెంటనే సురక్షి త ప్రాంతాలకు తరలించాలని 2000 పోస్ట్ కార్డులను ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా కేసారపు రవి మాట్లాడుతూ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్న డేంజర్ జోన్ లోని ఇండ్ల సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వేసిన విధంగా ఉన్నదని తెలిపారు 8 సంవత్సరాల నుండి బ్లాస్టింగ్ వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఈ సందర్భంగా తెలిపారుతక్షణమే తమ ఇండ్లను సేకరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చొరవ తీసుకోవాలని కోరారు మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు గారు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఇందారపు సరీన్, ఇందారపు సమ్మయ్య, మంతెన సమ్మయ్య, ఇందారపు సారయ్య , ఇందారపు ప్రవీణ్, ఇందారపు బృందం, ఇందారపు ప్రమీల, తుంగపల్లి లక్షి ్మ, ఇందారపు స్వరూప, బందెల శ్రీను, ఇందారపు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఏ వై ఎస్ నాయకులు

**చిట్యాల, ఆగష్టు 20 ప్రభాతవార్త:**



మండల కేంద్ర శివారు రాంనగర్ కాలనీకి చెందిన పర్లపల్లి భద్రమ్మ ఇటీవల గుండెపోటుతో మృతి చెందింది. ఈ మేరకు బుధవారం అంబేద్కర్ యువజన సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం 50 కిలోల బియ్యాన్ని అందజేసి, వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కట్కూరి నరసయ్య, ఆరేపల్లి అంకుస్, బో ట్ల రాజయ్య, శీలపాక రాజేందర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు, జన్నే యుగేందర్, నాయకులు గుర్రం శంకర్, గురుకుంట్ల కిరణ్, కటుకూరి సునీల్, ఆరేపల్లి రాజు, గుర్రం అశోక్, కట్టుకూరి హరీష్, ఏ కు మల్లేష్, మొలుగూరి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నిరాధారమైన ఆరోపణలు సరికావు

**టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి.**

**చిట్యాల, ఆగష్టు 20 ప్రభాతవార్త:**



బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిషి ధర్ రెడ్డి తనపై, తన కుటుంబ సభ్యులపై చేస్తున్నారుపన నిరాధారమైందని టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బిజెపి జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి గ్రామానికి చెందిన పంచిక మహేష్ గొడవకు తను తన కుటుంబ సభ్యులు బాధ్యులని ఆరోపించడం అతని అవివేకానికి నిదర్శనంగా నిలుస్తుందని ఉన్నారు. టేకుమట్ల మండల ప్రజలు తనకు రాజకీయంగా అండగా నిలిచి జెడ్పిటిసి గా అత్యధిక మెజార్టీతో గెలిపించారని గుర్తు చేశారు. ప్రజల ఆదరణ తో మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చిట్యాల, టేకుమట్ల మండలాల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నట్లు చెప్పారు. పార్టీలపరంగా బిజెపి పార్టీని బలోపేతం చేయడం మరిచిపోయి గుర్తింపు పొందిన తనపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. పంచిక మహేష్ గొడవకు తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఉందని నిరూపిస్తే ఎలాంటి కండిషన్స్ కైనా తాను సిద్ధమని అన్నారు. నిరూపించకపోతే తాము పెట్టిన కండిషన్ కు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఇప్పటికైనా తనపై చేసిన ఆరోపణల వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాల్వపల్లి మాజీ సర్పంచ్ పులి సునీత అంజిరెడ్డి,వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శభాష్ పోలీస్..!

**పోగొట్టుకున్న బంగారం గంట వ్యవధిలో రికవరీ**

**సీసీ కెమెరాలు ఆధారంగా గుర్తించిన భూపాలపల్లి పోలీసులు**

**భూపాలపల్లి రూరల్, ఆగష్టు 20, ప్రభాతవార్త :**

పోగొట్టుకున్న బంగారం బాధితురాలికి అప్పగింత వివరాల్లోకి వెళ్తే దీక్షకుంటకు చెందిన పక్కల రాజమ్మ అనే వ్యక్తి పని నిమిత్తం భూపాలపల్లి బ్యాంకుకు వస్తున్న క్రమంలో అంబేద్కర్ సెంటర్ వద్ద ఆటో దిగి చూసుకునేసరికి పర్సులో నుంచి చైను మరియు చెవి కమ్మలు జారీ కింద పడిపోయినాయి బ్యాంకుకు వెళ్లిన తర్వాత చూసుకుంటే అవి పోయినట్లు గుర్తించి వెంటనే పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయగా సీసీ కెమెరాల ద్వారా అట్టి బంగారం దొరకబట్టి బాదితురాలకి అప్పగించడం జరిగింది కాబట్టి ప్రతి ఒక్కరు విధిగా తమ షాపుల వద్ద లేదా కమ్యూనిటీగా ఏర్పడి సీసీ కెమెరాలు పెట్టుకోవాల్సిందిగా పోలీస్ వాళ్ల విజ్ఞప్తి.. బాధితురాలు పోగొట్టుకున్న బంగారాన్ని తిరిగి అప్పగించినందుకు భూపాలపల్లి ఎస్సై సాంబమూర్తి, కానిస్టేబుళ్లు రాంబాబు సతీష్ లకు కృతజ్ఞతలు తెలిపింది.



## చిట్యాల లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**చిట్యాల, ఆగష్టు 20 ప్రభాతవార్త;**

భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించడం ఘటించారు.అనంతరం స్వీట్లు పంపిణీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తిరుపతి మాట్లాడుతూ ఐటీ రంగాన్ని తీసుకొచ్చి దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకువచ్చిన మహా సాద్వి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. అలాగే భారత రాజ్యాంగం కల్పించినటువంటి ఓటు హక్కును 18 ఏళ్లు నిండిన యువతి యువకులకు ఓటు హక్కును కల్పించింది మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. భారతదేశానికి ప్రధానమంత్రిగా అనేక సేవలందించి, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య, చిట్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, చిట్యాల టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ , బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ , వికలాంగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పిట్టల సాంబయ్య మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రాజ్ మహమ్మద్ ,నాయకులు బుర్ర మల్లేష్ ,ఏరుగొండ గణపతి, నర్ర శివరామకృష్ణ ,పుల్ల సమ్మయ్య ,సరికొమ్ముల సదయ్య శనిగరం మొగిలి, అందుకుల రాజు తదితరులు పాల్గొన్నారు.



## సాంకేతిక రంగానికి పునాది వేసిన నాయకుడు రాజీవ్ గాంధీ

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి**

**-ఘనంగా రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు**



**కాటారం, ఆగష్టు 20, ప్రభాతవార్త**

రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని, ప్రపంచదేశాల్లో దేశాన్ని బలమైన దేశంగా చేయడానికి రాజీవ్‌గాంధీ చేసిన కృషి వెలకట్టలేనిదని కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ 81వ జయంతిని పురస్కరించుకొని కాటారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకున్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ..ప్రజాస్వామ్య దేశానికి పంచాయతీ రాజ్ సంస్థలు అవసరమని గుర్తించి వాటిని తీర్చిదిద్దిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. 61వ రాజ్యాంగ సవరణతో ఓటేసేందుకు కనీస వయసు 21 నుండి 18 ఏళ్లకు తగ్గించిన నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. 91 పార్లమెంట్ ఎన్నికల్లో 40 శాతం టికెట్లను యువతకు కేటాయించి తాను మాటలకారి కాదని, చేతల్లో చూపిస్తానని రాజీవ్ గాంధీ నిరూపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, రేగులగూడెం మాజీ సర్పంచ్ వొన్న వంశవర్ధన్ రావు, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, అయిత శకుంతల, మాజీ ఎంపిపి బొడ్డు మల్లయ్య, చీమల రాజు, రఘురాం, కామిడి వెంకట రెడ్డి, చీర్ల తిరుపతి రెడ్డి, గడవేని దేవేందర్ యాదవ్, ఆత్మకూరి కుమార్ యాదవ్, బీసుల నర్సయ్య, బీరెల్లి మహేష్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 9 ఫర్టిలైజర్స్ షాపుల లైసెన్స్‌లు రద్దు

**-జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల దుకాణాలను నిర్వహిస్తున్న జిల్లాలోని తొమ్మిది షాపుల లైసెన్స్‌లను రద్దుచేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయ నిర్మల తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత అధిగమించేందుకు వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖలు సంయుక్తంగా తనిఖీల్లో భాగంగా అన్ని మండలాల సొసైటిల్లోని యూరియా నిల్వలు పకడ్బందీగా రైతులకు పంపిణీ చేయడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల ఎరువుల దుకాణాలను టాస్క్‌ఫోర్స్ టీంలు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఎరువుల నియంత్రణ చట్టం 1985ను అతిక్రమించి ఎరువుల వ్యాపారం నిర్వహిస్తున్న జిల్లాలోని డోర్నకల్-3, కురవి-2, మరిపెడ-1, చిన్నగూడూరు-1, నెల్లికుదురు-1, మహబూబాబాద్-1 మొత్తం తొమ్మిది ఎరువుల దుకాణాల లైసెన్స్‌లను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా స్థానిక సాలార్‌తండాలోని ఈశ్వరీ ట్రేడర్స్ ప్రభుత్వ నిబంధనలు పాటించకపోవడంతో షోకాజ్ మెమోలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రైవేట్ ఎరువుల డీలర్స్ వారికి ఇచ్చే యూరియా, ఇతర ఎరువుల నిల్వలను పకడ్బందీగా స్టాక్ రిజిస్టర్‌లో, ఈపాస్ మిషన్‌లో పొందుపర్చి బిల్లుల రూపంలో ప్రతి బస్తా అందించాలని, నిబంధనలు అతిక్రమిస్తే వారి లైసెన్స్‌లు రద్దుచేస్తామని వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఏడిఏ శ్రీనివాసరావు, డిపిఆర్‌వో రాజేంద్ర ప్రసాద్ తదితరులు ఉన్నారు.







## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

బయ్యారం,ఆగస్టు20,ప్రభాతవార్త:



ఆధునిక భారత రూపకర్త, ఐటి విప్లవ పితామహుడు, మాజీ ప్రధానమంత్రి భారత రత్న స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను బుధవారం మండలంలోని కొత్తపేట సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ ముందుచూపు వల్లే భారతదేశం ఇప్పుడు ఆర్థిక, సాంకేతిక రంగాల్లో పటిష్టంగా మారిందని, స్థానికసంస్థల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్, యువతకు 18ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం వంటి నిర్ణయాలు రాజీవ్‌గాంధీ హయాంలో తీసుకున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరామయ్య, రామ్మూర్తి, సురేష్, శివ, రాంబాబు, సురేష్, గోపాల్, వెంకటేశ్వరరావు, సతీష్, దుర్గారావు, కృష్ణ, వీరభద్రం, పుల్లయ్య, శ్రీను, సతీష్, సాయి, రాజు, బాలకృష్ణ, నరేష్, కుమార్, బాలరాజు, రామయ్య, శ్రీను, వెంకన్న, రామకృష్ణ, సత్యం, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నరోడ్డు కాస్తా పాడైపోయే

**-నిర్మాణం పూర్తికాకముందే వాహనాల రాకపోకలు**

**-తీవ్ర ఇబ్బందుల్లో వాహనదారులు**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మండలంలోని జంగిలిగొండ గ్రామ శివారులో ఉన్న బ్రిడ్జి నిర్మాణం పూర్తికాక ముందే వాహనదారులు బ్రిడ్జిపై నుండి వెళ్లడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందుల కు గురవుతున్నారు. గతంలో చెరువు నీరు వాగు ద్వారా బయటకు వెళ్లడానికి మోరీలు ఉండేవి. ఇటీవల వర్షాల కారణంగా మోరీలు కాస్తా పాడైపోవడంతో బ్రిడ్జి నిర్మాణం చెపట్టారు. బ్రిడ్జి నిర్మించిన తర్వాత దానిని ప్రారంభించముందుకే వాహనాల రాకపోకలు సాగడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెద్దవాహనాలు వెళ్లడంతో రోడ్డుమొత్తం బురదమయంగా మారడంతో ఎక్కడ జారిపడుతామోనని ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణం కొనసాగిస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు ఆ రోడ్డుపై వెళ్లాలంటే నరకయతాన అనుభవిస్తున్నారు. వచ్చిపోయే ఆటోలు బ్రిడ్జి దగ్గరకు వచ్చాక ప్రయాణికులను దింపి ఖాళీ ఆటోలు బ్రిడ్జి దాటాలంటే ఎక్కడ ఆటో పల్టీ కొడుతదోనని డ్రైవర్లు భయం గుప్పిట్లో వాహనాలను నడుపాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జికి అనుకొని ఉన్న రోడ్డుకు కాంట్రాక్టర్ కంకర,సిమెంట్‌తో మరామత్తు చేయించి ఉంటే ఇలాంటి దుస్థితి వచ్చేది కాదని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్, ఆర్ అండ్ బి అధికారులు చొరవ తీసుకొని బ్రిడ్జితో పాటు రోడ్డు నిర్మాణం పూర్తియిలో పనులు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

గార్ల,ఆగస్టు20,ప్రభాతవార్త:



భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను బుధవారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని సీతంపేట రోడ్డులో ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి మండలపార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణగౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ అతిచిన్న వయసులో భారతదేశ ప్రధానిగా ఎన్నికై ప్రపంచ దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన మహనీయుడని కొనియాడారు. దేశంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ జయంతి వేడుకల్లో ఎడ్ల అప్పయ్య, శంషాద్ బేగం, భూక్య అశోక్‌నాయక్, రాము, సర్వేష్, పిచ్చయ్య, రమేష్, రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియులో చేరిన స్కూల్‌బస్ డ్రైవర్లు

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు20,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్లు సుమారు 100మంది సిఐటియులో చేరినట్లు సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్నలు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులు, సమస్యలు పరిష్కారం కావాలంటే సిఐటియు ఒక్కటే శరణ్యమన్నారు. కార్మికులు ఐక్యంగా తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించాలని, కార్మికులకు ఎల్లవేళలా సిఐటియు అండగా ఉంటుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధిగా కృషిచేసే సిఐటియులో చేరుతున్నట్లు బస్‌డ్రైవర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నుకున్న నూతన కమిటీలో అధ్యక్షులుగా పి.ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా శ్రీను, లింగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఉప్పలయ్య, సహాయ కార్యదర్శులుగా మల్లేష్, శ్రీనివాస్, కోశాధికారిగా వంశీలో పాటు మరో పదిమందిని సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బోదకాలు నివారణ చర్యలపై కేంద్రబృందం తనిఖీ

బయ్యారం,ఆగస్టు20,ప్రభాతవార్త:



ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే బోదకాలు వ్యాది వ్యాప్తిచెందకుండా కాపాడుకోవచ్చని కేంద్రబృందం ప్రతినిధి డాక్టర్ నిర్మల్ జోయ్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి బోదకాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బోదకాలు నిర్మూలనపై ఇంటింటి సర్వే ద్వారా మందులు పంపిణీ విషయాలపై పలు కాలనీలను పరిశీలించి మందుల పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ పర్వీన్ మామ, డాక్టర్ సునిల్, సుధీర్, ఆరోగ్యకేంద్రం వైద్యులు విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు20,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మండలంలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన బాబురావు అనే వ్యక్తి గత సంవత్సరం డిసెంబర్ 25న కొమ్ముగూడెం-మహబూబాబాద్ వస్తున్న క్రమంలో తన ఫోన్ పోగొట్టుకోవడం జరిగింది. సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మహిళా కానిస్టేబుల్ ఉమ సెల్‌ఫోన్‌ను ట్రేస్ చేసి పట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం ఎస్సైలు వి.దీపిక, కె.రవికిరణ్‌ల ఆధ్వర్యంలో బాధితునికి సెల్‌ఫోన్ అప్పగించారు.

## రావూజీ ఆశయాలను కొనసాగించాలి

గార్ల,ఆగస్టు20,ప్రభాతవార్త:



గిరిజన ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసి పెత్తందార్లకు కంటిమీద కునుకు లేకుండా చేసి అమరుడైన ఇస్లావత్ రావూజి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.శ్రీనివాస్, మండల కార్యదర్శి సత్యవతిలు అన్నారు. బుధవారం వెంకటాపురం చౌరస్తాలో రావూజీ వర్ధంతిని పురస్కరించుకొని స్థూపం వద్ద వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లోకేశ్వరరావు, ఈశ్వర్‌లింగం, వెంకటేశ్వర్లు, వీరస్వామి, గోవింద్, ఉపేందర్‌రెడ్డి, రామకృష్ణ, బాబు, రామకృష్ణ, వశ్యా, రాము, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, నంద్యా, మోహన్, రాంనాథం, వీరభద్రం, బాజి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణం సీజ్

చిన్నగూడూరు,ఆగస్టు20,ప్రభాతవార్త:

మండలంలోని విస్సంపల్లి గ్రామంలో శ్రీతేజస్విని ఎరువుల దుకాణాన్ని సీజ్ చేసినట్లు మరిపెడ సహాయక వ్యవసాయ సంచాలకులు విజయ్‌చంద్ర తెలిపారు. బుధవారం సదరు ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేయగా రికార్డులు సరిగా చూపించకపోవడం, పిఓఎస్ ద్వారా ఎరువులను అమ్మకపోవడం, యూరియా సరఫరాలో నిర్లక్ష్యం చేయడం, పై అధికారుల సూచనలు పాటించకపోవడం వలన ఎరువుల దుకాణాన్ని సీజ్‌చేసి లైసెన్స్‌ను రద్దుచేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఉన్నారు.



# యూరియా కోసం రైతన్న వేతలు

**వృద్ధుల నుంచి పిల్లల వరకు బార్లు**
**పోలీస్ బందోబస్తు నడుమ పంపిణి**
**యూరియా కోసం చంటి పాపతో**
**లైన్ లో నిలబడ్డ మహిళ రైతు**

నరసింహుల పేట... ప్రభాత వార్త ఆగస్టు 20...



ఒకవైపు వర్షాకాలం పంటకు యూరియా వేయవలసిన కీలక సమయం మరోవైపు రైతుల అవసరానికి సరిపడా రాని యూరియాతో రైతన్న పడుతున్న కష్టాలు ఇంత అంత కాదు మండల కేంద్రంలో బుధవారం యూరియా కోసం వృద్ధుల నుంచి పెద్దల వరకు బస్తా కోసం పొద్దాక లైన్లో నిలబడి రైతు పడుతున్న కష్టం అంతా ఇంతా కాదు ఇదే కాకుండా మండల కేంద్రంలో మహిళా రైతు యూరియా కోసం చిన్న పాపతో లైన్ లో నిలబడి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు చాలీచాలని యూరియాతో అధికారులు పోలీసుల సహకారంతో రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా వరుస లైన్లతో వచ్చిన కాస్త యూరియా అధికారులు దగ్గరుండి రైతులకు పంపిణీ చేస్తున్నారు ఇప్పటికైనా రైతుల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని మండలంలోని రైతులందరికీ కావలసిన యూరియాని అందించాలని టిఆర్ఎస్ పార్టీ సిపిఎం పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గుణగంటి మోహన్ ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నారు.

## రైతులపై లాఠీ చార్జి అవాస్తం

**తొర్రూర్ డి.ఎస్.పి కృష్ణ కిషోర్**

నరసింహులపేట.... ప్రభాతవార్త ఆగస్టు 20..



యూరియా పంపిణీలో పోలీసులు రైతులపై లాఠీ ఛార్జ్ చేశారంటూ సోషల్ మీడియాలో వార్తలు ప్రచారం అవాస్తవాన్ని తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్ అన్నారు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాము కూడా వ్యవసాయ కుటుంబం ఉండే వచ్చామని తమకు రైతుల కష్టాలంటే తెలుసని కేవలం యూరియా కొరత ఉన్నందున రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా కొరత ఉన్న యూరియాను చూపద్దతలో లైను పద్ధతిలో ఇవ్వడానికి వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగిందని ఇలాంటి ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా సోషల్ మీడియాలో ప్రచారించడం సరికాదని అన్నారు ఈ సమావేశంలో ఎస్సై సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన కాంగ్రెస్ ఎంపీల పోరాటం

ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగస్టు 21



రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ అన్నారు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రైతుల బాధను ఢిల్లీకి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేయడం కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయమని రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలతో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ ఆందోళనలకు దిగారు దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసిందని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించి కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరాకు అనుమతులు ఇచ్చారని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చెయ్యాలని చూసిన మోడీ ప్రభుత్వానికి తెలంగాణ రైతుల ఉసురు తాకుతుందని యూరియా ఎవరి చేతిలో ఉంటుందో గత 10 సంవత్సరాలు పాలించిన పాలకులకు తెలవదా అని ప్రశ్నించారు అంతకుముందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్, గుజ్జునూరి బాబురావు, కాలేరు శివాజీ, చిన్నాలకట్టయ్య, మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము, ఓబీసీ మండలాధ్యక్షులు మర్ద హరికృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహా ధర్నా విజయవంతం చేయ్యాలి

ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగస్టు 21



పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర శాఖ తలపెట్టిన సెప్టెంబర్ 1 వ తేదీన ఇందిరా పార్కులో నిర్వహించే మహాధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి కోరారు మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో మండల విద్యాధికారి శ్రీమతి జంగారూపారాణి చేతుల మీదుగా మహా ధర్నా పోస్టర్ను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్క ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అలాకాని పక్షంలో పాత పెన్షన్ విధానాన్ని సాధించేవరకు పోరాటం జరుగుతుందని ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా మరి ఎంపీగా చేసిన రాజకీయ నాయకులకు ఉన్న పెన్షన్ 30 సంవత్సరాలకు పైగా ప్రభుత్వ పథకాల నిర్వహణలో భాగమయ్యే ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎందుకు ఇవ్వరని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు సెప్టెంబర్ ఒకటిన జరగబోయే మహాధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయ మిత్రులందరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వీరన్న, జిల్లా కార్యదర్శి దేవేందర్, సభ్యులు అమ్మ యాకయ్య, కిషన్, సమ్మిరెడ్డి, నారాయణ, యాదగిరి, యాకయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

నెల్లికుదురు, ఆగష్టు 20, ప్రభాత వార్త



పరిసరాల పరిశుభ్రత, పచ్చదనాన్ని పెంపొందిం చడం ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ బంటు కవిరాజు అన్నారు. బుధవారం నాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛ కళాశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల ఆవరణంలో ఉన్న పిచ్చి మొక్కలను, ముళ్ళమొక్కలను తొలగించారు. అనంతరం 'స్వచ్ఛదనంపచ్చదనం'పై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా లేకపోతే డెంగీ, చికున్‌గున్యా, మలేరియా వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నదని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే మన సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని విద్యార్థులకు సూచించారు. వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి, వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నాగేశ్వరరావు, శ్రీనివాస్, బాబు, యాకన్న, సతీష్, సుభాష్, రామ్మూర్తి అధ్యాపకేతర బృందం సైదా, లక్ష్మణ్, గౌరీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అజయ్, సలీం, కిరణ్, సాయి, నవ్య, మోనిక, అక్షి త తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## రైతులను రొడ్డెక్కిస్తున్న చరిత్ర కాంగ్రేస్‌కు దక్కుతుంది

**మాజీ ఎంపి మాలోతు కవిత**

నెల్లికుదురు, ఆగష్టు 20, ప్రభాతవార్త



నేడు తెలంగాణ రాష్ట్రంలో యూరియా కోసం రైతులను రొడ్డెక్కిస్తున్న నీచమైన చరిత్ర కాంగ్రేస్ పార్టీకే దక్కుతుందని మహబాద్ జిల్లా బిఅర్ఎస్ అద్యక్షురాలు, మాజీ ఎంపి మాలోతు కవిత అన్నారు. బుధవారం మండల కేంద్రంలో యూరియా కోసం రైతులు పిఏసిఎస్ ముందు నెల్లికుదురు..మహబాద్ రొడ్డుపై ధర్నా చేస్తున్న క్రమంలో విచ్చేసిన కవిత రైతులకు అండగా నిలిచి, తక్షణమే రైతులకు సరిపడి యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...నాడు బిఅర్ఎస్ పాలనలో కేసిఅర్ ముఖ్యమంత్రిగా ఏ ఒక్కనాడు కూడ రైతులకు యూరియా కష్టాలు రానివ్వలేదని, కేసిఅర్ ముందు చూపుతో ముందస్తుగా తెలంగాణ రాష్ట్ర రైతాంగినికి సరిపడి యూరియా తీసుకొచ్చిన మహానీయుడు కేసిఅర్ అని కొనియాడారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మహబాద్ జిల్లాలో రైతులు యూరియా కోసం నానా ఇబ్బందులు పడ్తున్నారని, మహిళలు, చంటిపిల్లల తల్లులు కూడ యూరియాకోసం రోడ్డుపై నిలపడే దరిద్రపు పరిస్దితి ఈ కాంగ్రేస్ పాలనలో కొనసాగుతుందన్నారు. ఇప్పటికైన కలెక్టర్ నెల్లికుదురు వచ్చి యూరియా ఎప్పుడందిస్తారో తెలుపాలని రైతుల సమక్షంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

నరసింహులపేట.... ప్రభాతవార్త ఆగస్టు 20...



పేదలకు వరం సీఎంఆర్ఎఫ్ అని బొజ్జన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లెల శ్రీనివాసరావు గ్రామ పార్టీ అధ్యక్షులు గాడి పెల్లి శీను అన్నారు బుధవారం బొజ్జన్నపేట గ్రామంలో ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సాకారంతో సీఎం రిలీఫ్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో గ్రామంలోని భానోతులక్షి ్మ 25000 బానోతు సురేష్ 12000 బౌసింగ్ 35000 చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు నాగబెల్లి ముఖేష్ మెరుగు నరేష్ బానోతు వీరన్న కళ్యాణ్ సురేష్ అనిల్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు పరచడంలో ప్రభుత్వం విఫలం

నరసింహుల పేట... ప్రభాత వార్త ఆగస్టు 20...



హామీలు అమలు పరచడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ అన్నారు బుధవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ఆవరణలో మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు రావడానికి ఎన్నో హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన అనంతరం ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించాలన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు దేవేందర్ బండి రమేష్ రమేష్ రెడ్డి శ్రీశైలం రామన్న నాగన్న నరసింహారెడ్డి రమేష్ మదర్ శీను వెంకన్న వంశీ హోలీ లఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## హక్కులకై కలబడడమే కాదు బాధ్యతలకు నిలబడతాం.

*గంగారం ఆగస్టు 20 ప్రభాతవార్తతెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషః*

గంగారం మండల కమిటీ సమావేశం బుధవారం మండల శాఖ అధ్యక్షులు పెనుక వీరస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య మాట్లాడుతూ ఫెడరేషన్ కార్యకర్త సంద్రా.ఉపేందర్ రావు గంగారం మండలం పులుసం వారి గుంపు,పాఠశాలకు గత నవంబర్లో విధులకు హాజరవుతున్న క్రమంలో దురదృష్టవశాత్తు రోడ్డు యాక్సిడెంట్ లో మరణించిన విషయం విధితమే.మరణించిన దగ్గర నుండి నేటి వరకు టిపిటిఎఫ్ గంగారం ,కొత్తగూడా మండల శాఖలు మరియు మహబూబాబాద్ జిల్లా శాఖ వారి సహకారంతో కుటుంబానికి అండగా ఉంటూ మృతి చెందిన 20 రోజులలో ఫెడరేషన్ కార్యకర్తల వద్ద నుండి రూ: 1,50,000,జామా చేసి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసాం అదేవిధంగా అతను పని చేసిన నెల మీద 11 రోజులకు వేతనం ఇప్పించి, ప్రభుత్వ నిబంధనావలి ప్రకారం వారి కుటుంబానికి రావలసిన పెన్షన్, గ్రాడ్యుటి ఇప్పించామని,



ఉపేందర్రావు సతీమణికి కారుణ్య నియామకం కింద ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగం ఇప్పించడంలోఈమేరకు గంగారం మండల శాఖ మరియు జిల్లా శాఖలు సంయుక్తంగా కృషి చేసి స్వతంత్రానికి పూర్వం నుండి ఫెడరేషన్ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తూ వస్తున్న సంస్థ అని, హక్కులు అనేటివి కొట్లాడి సాధించుకోవాలి కానీ బ్రతిమాలితే సాధ్యం కావని వారు అన్నారు ఉపేందర్ రావు సతీమణికి ఉద్యోగం ఇప్పించుటకు సహకరించిన గంగారం విద్యాశాఖ అధికారి,కోమట్లాగూడెం కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయురాలు,ఫెడరేషన్ కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగారం మండల ప్రధాన కార్యదర్శి అయిలబోయిన శ్రీకల, గూడూరు మండల బాధ్యులు ఈక ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

*గూడూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త*




రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా పరిణమించిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానానే ్న పునరుద్ధరించాలని తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎండి రఫీ డిమాండ్ చేసారు. వచ్చే నెల 1న పెన్షన్ విద్రోహదినం సందర్భంగా పిఆర్టీయుటిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నా వాల్పోస్టర్లను బుధవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సిపిఎస్ రద్దుతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరారు. పిఆర్టీయుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు లక్షపతి, కార్యదర్శి పి విజయ్కుమార్లు మాట్లాడుతూ హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నాచౌక్ నందు సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా తమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాధర్నాకు సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్దెత్తున్న తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ ం మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ రవిచంద్ర, ఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కాలేజ్ హాస్టల్ను ఏర్పాటు చేయాలి




*గూడూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త*

గూడూరు మండల కేంద్రంలో కాలేజ్ హాస్టల్ను ఏర్పాటు చేయాలని డిఎస్ఎఫ్ఐ మండలశాఖ డిమాండ్ చేసింది. ఈమేరకు బుధవారం గూడూరు తహసిల్దార్ నాగభవానికి సంఘం ప్రతినిధులు మెమోరాండం అందజేసారు. గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వంద మందికి పైగా ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్నారని, ఇందులో దూర ప్రాంతాల్లోని వివిధ గ్రామాల నుండి వచ్చే విద్యార్థులే ఎక్కువగా ఉన్నారని, వర్షాకాలం సమయంలో విద్యార్థులు సక్రమంగా కళాశాలకు వెళ్లని పరిసి ్థతులు కూడా ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఇబ్బందులన్నింటినీ ధృష్టిలో ఉంచుకొని గూడూరులో కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. లేని తీరుకు విద్యార్థులతో కలిసి సమరశీల పోరాటాలు చేస్తామన్నారు. కార ్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ ప్రతినిధులు దేవేందర్, వీరేష్ పాల్గొన్నారు.

## గూడూరు మండలంలో రాజీవ్ జయంతి

*గూడూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త*



స్వర్గీయ మాజీ భారత ప్రధాని రాజీవ్గాంధీ జయంతిని కాంగ్రెస్పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో బుధవారం గూడూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని గుండెంగ గ్రామ కాంగ్రెస్పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజీవ్గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఇక్కడి కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ సుమలత, పిఎసిఎస్ డైరెక్టర్ గోర్యాబాల్య, పార్టీ నాయకులు కందిక కృష్ణ, శంకర్, దామోదర్, రబ్బాని, మంజ, రాజు, రెడ్య, ఈరు, శ్రీనివాస్, రాములు, వెంకన్న, అరుణ్కుమార్లు పాల్గొన్నారు. అదేవిధంగా గూడూరు మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించగా మండలపార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లుతో పాటు నాయకులు వాంకుడోతు కొమ్మాలు, బీరం శ్రీపాల్రెడ్డి, బొల్లికొండ మధు, నరేష్రెడ్డి, చంటి స్వామి, యాకయ్య, వీరస్వామి, శ్రీనివాస్, శంకర్, నాగరాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## ఏజెన్సీ రైతులకు ఎరువులు అందించడం లో ప్రభుత్వం విఫలం

*గంగారం ఆగస్టు 20 ప్రభాతవార్త*



వర్షాదారిత పంటల పైఆధార పడి కేవలం మొక్క జొన్న పత్తి,క ందులు,ఆకాశపాయ లో వరి వేసుకొని ఏళ్ల తరబడి ఎలాంటి నీటి ఆధారం లేకుండా వ్యవసాయం చేస్తున్న ఏజెన్సీ ప్రాంత రైతులకు పంటలు పండిచాడమే ఒక సవాల్ అయితే వాటి దిగుబడి కోసం వినియోగించే ఎరువుల ను అందించడం లో పూర్తిగా నిరక్ష ్యంల్ల చేయడం కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలకు ఏ మాత్రం భావ్యం కాదని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ తీవ్రంగా విమర్శిస్తుంది. భూర్జువ రాజకీయ పాలక వర్గ పార్టీలు ప్రభుత్వాలు దేశంలో ని రాష్ట్రము లోని ప్రజా సమస్య ల ను పరిష్కరించడం ను పక్కకు పెట్టి నిత్యం రాజకీయ విమర్శలు చేసుకుంటూ,కాలమేల్ల దీస్తూ ప్రజా అవసరాలను పట్టించుకోకుండా ఉంటున్నారనే నేడు ఎరువుల కొరత ఉన్న విషయమే నిదర్శనమని రైతుల పట్ల ఏమాత్రం పట్టింపు ఉన్నా రైతులకు సకాలంలో అందుబాటులోకి ఎరువుల ను తీసుకు రావాల్సిన్నది

## విగ్రహాల ఏర్పాటుకు ధరఖాస్తులు చేసుకోవాలి

*గూడూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త*

త్వరలో జరగనున్న వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలోని గ్రామాల్లో గణేష్ విగ్రహాలు ఏరా ్పటు చేసుకునే వారు ఆన్లైన్ ద్వారా పోలీస్శాఖకు ధరఖాస్తు చేసుకోవాలని ఎస్ఐ గిరిధర్రెడ్డి తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి మండలపాలు ఏర్పాటు, విగ్రహాల ప్రతిష్ట, శోభాయాత్రలు, నిమజ్జనం కార్యక్రమాలకు విధిగా ఆన్లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకొని రిజి స్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

## కనుమరుగవుతోన్న జాతీయ క్రీడాకారుల క్రీడా మైదానం

*ధర్మసాగర్ ఆగస్టు 20 (ప్రభాతవార్త):*

50 సంవత్సరాలకు పైగా విద్యను ధర్మసాగర్ మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులకు అందించి ఎందరో జాతీయ క్రీడాకారులకు నెలవుగా మారిన ధర్మసాగర్ బాలుర పాఠశాల (పెద్దబడి) క్రీడా మైదానం కనుమరుగవుతోందని పెద్ద బడిలో చదివిన సీనియర్ జాతీయ క్రీడాకారులు పత్రికా ముఖంగా తమ ఆవేదన వ్యక్తం చేశారు. పేరుతో మైదానంలో మొక్కలు నాటడం జరిగిందని మైదానంలో ఉన్న హ్యాండ్ బాల్ గోల్ పోల్స్ ను పూర్తిగా తొలగించి ప్రక్కకు నిరూపయోగంగా పడవేయడం జరిగిందని మైదానంలోకి బయట నల్లాలు లీక్ అయి నీరు మైదానంలోకి ప్రవేశించి బురద భయంగా క్రీడా మైదానం అవుతుందని పాములు విషపూరిత క్రిమి కీటకాలు సంచారానికి అణువుగా పెద్దబడి క్రీడా మైదానం తయారయిందని మద్యం సీసాలు క్రీడా మైదానంలో అక్కడక్కడ దర్శనమిస్తున్నాయని వాపోయారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ధర్మసాగర్ బాలుర పాఠశాల క్రీడా మైదానాన్ని శుభ్రపరచి అభివృద్ధి చేసి తొలగించిన హ్యాండ్ బాల్ క్రీడా పోల్స్ పునరుద్ధరించి క్రీడా మైదాన పర్యవేక్షణకు అదనంగా ఒక ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ ను ఇన్చార్జ్ గా నియమించి సాయంత్రం వేళలో మైదానంలోకి వచ్చే క్రీడాకారులకు తర్ఫీదు నిచ్చే విధంగా క్రీడా మైదానాన్ని క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని ఈ పాఠశాలలో చదివిన పలువురు జాతీయ క్రీడాకారులు కోరుకుంటున్నారు. క్రీడా మైదానం బాగుపడితే రాబోయే కొత్త క్రీడాకారులకు జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయడానికి తాము తర్ఫీదు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పూర్వ సీనియర్ జాతీయ క్రీడాకారులు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి విద్యాశాఖ అధికారులతో సంప్రదించి ప్రభుత్వ బాలుర పాఠశాల (పెద్దబడి) క్రీడా మైదాన అభివృద్ధికి చొరవ చూపాలని కోరుతున్నారు.



# ఏజెన్సీ రైతుల సమస్యలు పరిష్కరించాలి

## వ్యవసాయం,రైతు సంక్షేమ శాఖ చైర్మన్ కోదండ రెడ్డి

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,

ఏజెన్సీ గ్రామాలలో ఎన్నో సంవత్సరాలుగా తిష్ట వేసిన ఆదివాసీల సమస్యలపై గత కొంతకాలంగా ఆదివాసి నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నరసింహామూర్తి తన గళం వినిపిస్తున్నారు.ఇదే క్రమంలో 2025 ఆగస్టు 14 న బూర్గుల రామకృష్ణారావు భవనంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ని కలిసి ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల ఆర్థిక అభివృద్ధికి అడ్డుగోడలా మారుతున్న అనేక అంశాలను కోదండ రెడ్డికి కొర్స.నరసింహామూర్తి వివరించారు.ఈ సమస్యలపై దృష్టి సారించిన చైర్మన్ కోదండ రెడ్డి హైదరాబాద్ లోని బూర్గుల రామకృష్ణారావు భవనంలోని తన అధికార కార్యాలయంలో బుధవారం రాష్ట్ర స్థాయిలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. హక్కు పత్రాలు ఉన్న పోడు భూములకు బ్యాంకు రుణాలు సకాలంలో మంజూరు చేయాలని అధికారులను కోదండరెడ్డి కోరారు.పాలెం వాగు ప్రాజెక్ట్ ప్రధాన కాలువకు 11 కిలోమీటర్లు మేరకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పిస్తే, ఆదివాసీ రైతులు ఉచిత విద్యుత్ ద్వారా పలు రకాల సాగు చేసుకొని ఆర్థికంగా స్థిరపడతారని ఇరిగేషన్ అధికారులకు తెలిపారు అని వివరించారు. పోడు రైతులను



ఇబ్బందులకు గురిచెయ్యొద్దని అటవీ శాఖా అధికారులకు తెలిపారు.త్వరలో సాగులో ఉన్న భూములకు అసైన్మెంట్ ప్రక్రియ ద్వారా పట్టాలు మంజూరు చేసే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ట్రైబల్ కమిషన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియాలో విద్య, వైద్య సేవలు మెరుగు పర్చాలని, ఆదివాసీ గిరిజనులను అన్ని రంగాలల్లో పురోగతి సాధించేలా చూడాలన్నారు.ములుగు జిల్లాలో మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుతో నష్టపోయి రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలబడిందన్నారు.ఆదివాసీ గిరిజన న్యాయవాదులు ఆదివాసీల పక్షాన నిలబడాలని, వారికీ అవసరం అనుకుంటే ఉచిత న్యాయ సహాయం అందించాల్సిన అవసరం ఉందని కోదండ రెడ్డి న్యాయవాదులకు సూచించారు .ప్రజా ప్రభుత్వంలో ఆదివాసీలకు,గిరిజనులకు అన్యాయం జరిగితే సీఎం రేవంత్ రెడ్డి సహించరన్నారు.సామాజిక బాధ్యతను గుర్తెరిగి ఆదివాసీ న్యాయవాదులు ఆదివాసీల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సాగులో ఉన్న పోడుభూముల రైతులకు పోడు హక్కు పత్రాలు ఇవ్వాలని కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ని న్యాయవాది వాసం ఆనంద్ కోరారు. ఎన్నో సంవత్సరాలుగా అటవీ,రెవిన్యూ



శాఖల మధ్య వివాదస్పదంగా ఉన్న భూములను, ఇరు శాఖలతో జాయింట్ సర్వే చేసి సమస్యను పరిష్కరించాలన్నారు.రెవిన్యూ భూముల నిర్వహణకు ప్రత్యేక పోర్టల్ ఉన్నట్టు,పోడు భూములకు ప్రత్యేక పోర్టల్ పెట్టి ఆన్లైన్ పహాణిలు జారీ చేయాలని కోరారు.సాగులో ఉన్న ప్రభుత్వ భూములకు ఆసైన్మెంట్ ప్రక్రియ ద్వారా పట్టాలు మంజూరు చేయాలనీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆదివాసీల సర్వతో ముఖాభి వృద్ధికి పాటు పడాల్సిన ఐటీడీఏల పనితీరు అత్యంత హీనస్థితిలో ఉందని, ఐటీడీఏ ల పనితీరు మెరుగు పడాలన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి,కమిషన్ సభ్యులు భూమి సునీల్, భవాని రెడ్డి గంగాధర్ యాదవ్,రాంరెడ్డి.గోపాల్ రెడ్డి,రాములు నాయక్, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, అటవీశాఖ నుండి రమణారెడ్డి,గిరిజన సంక్షేమ శానుండి సర్వేశ్వర్ రెడ్డి,భద్రాచలం, ఏటూరునాగారం, ఉట్నూరు, మన్ననూర్ ఐటీడీఏ అధికారులు, సిసిఎల్ఏ అడిషనల్ కమిషనర్ అధికారులు, తెలంగాణ అడ్వకేట్ మంగీలాల్ నాయక్, వాసం. ఆనంద్, తెలంగాణలోని అన్ని బ్యాంకుల అధికారులు, నీటిపారుదుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

## -రైతులను ఇబ్బందులు పెడితే సహించేది లేదు

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలో ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం కలెక్టర్ జిల్లాకేంద్రంతో పాటు జిల్లాలోని కురవి, మరిపెడ, దంతాలపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరాగాంధీ సెంటర్‌లోని శ్రీవెంకటేశ్వర ఎరువుల దుకాణం, సాలార్‌తండా ప్రాంతంలోని ఫర్టిలైజర్, ఫెస్టిసీడ్స్ షాపులను సందర్శించారు. స్టాక్ నమోదను అధికారులతో కలసి పరిశీలించారు. రైతులతో మాట్లాడి ఎవరుకూడా ఆందోళన చెందవద్దన్నారు. యూరియాను కొనుగోలు చేసేటప్పుడు రైతులు భూమి వివరాలు ఆధార్ కార్డును పరిశీలించి ఇవ్వవలసిందిగా వ్యాపారస్థులకు సూచించారు. ఆన్‌లైన్ విధానం ఓపిఎంఎస్ ద్వారా మాత్రమే యూరియాను పంపిణీ చేయాలన్నారు. జిల్లాకు కావాల్సిన డిమాండ్ మేరకు ప్రభుత్వం తెప్పిండచం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాస్, తహశీల్దారు రాజేశ్వర్‌రావు, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, తదితరులు ఉన్నారు.



# రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి

## -నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

మహదేవపూర్, ఆగష్టు 20, ప్రభాతవార్త



మహాదేవ పూర్‌లోని పిఏసిఎస్ ఎరువుల దుకాణాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దుకాణంలో ఎరువుల నిల్వలు, రైతులకు అందజేస్తున్న విధానం, రికార్డులను పరిశీలించారు. రైతులకు అవసరమైన ఎరువులు సరిపడ మోతాదులో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే ఎరువుల పంపిణీలో ఎటువంటి లోపాలు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. రైతుల అవసరాలను బట్టి తక్షణమే సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాంత రైతులకే ఇవ్వాలని, బయటి రైతులకు ఇవ్వొద్దని ఆదేశించారు. ఈ సందర్భంగా పట్టాదారు పాసు పుస్తకాలు లేని రైతులకు ఏ విధంగా ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సాగు విస్తీర్ణాన్ని బట్టి 2 నుండి 3 బస్తాలు ఇస్తున్నామని తెలిపారు. ప్రయివేటు డీలర్లు యూరియాకు ఇతర ఎరువులు లింకు పెట్టి ఇవ్వొద్దని అలా చేస్తే పోలీస్ కేసులు నమోదు చేయడంతో పాటు లైసెన్స్ రద్దు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. పంటలకు ఒకే సారి యూరియా వేయకుండా విడతల వారిగా ఏ మేరకు వినియోగించాలో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. టాస్క్ ఫోర్స్ టీములు ఎరువుల విక్రయాలు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ఎక్కడైనా కొరత ఏర్పడితే ప్రత్యాన్మయ ఏర్పాట్లు తో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. పీఏసీఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, వ్యవసాయ శాఖ ఏఓ సుప్రజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియాతో పర్యావరణ పరిరక్షణ

## - రైతుల్లో చైతన్యం తీసుకరావాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

నానో యూరియాతో అనేక ప్రయోజనాలున్నాయని, రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు.కొరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌వారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులకు నానో టెక్నాలజీ పైన అవగాహన సదస్సు జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా హాజరై మాట్లాడుతూ





సాంప్రదాయ యూరియా వాడటంవల్ల పర్యవరణ కాలుష్యం, భూగర్భ జలవనరులకు ఇబ్బంది కలగడమే కాకుండా, నేలకు కూడా చాలానష్టం కలుగుతుందన్నారు.నానో యూరియా అనేది నానోటెక్నాలజీ సహాయంతో తయారు చేయబడిన ద్రవరూపంలో ఉండే ఎరువుఅని, దీనిని వాడకంవల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. నానో యూరియా మొక్కలకు సమర్థవంతంగా నత్రజనిని అందిస్తుందని, పంట దిగుబడిని పెంచడంలో సహాయపడుతుందన్నారు. సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానోయూరియా తక్కువ మొత్తంలో వాడడం వల్ల ఇది మట్టి, నీటికాలుష్యాన్ని తగ్గిస్తుందన్నారు. అధిక దిగుబడితో పాటు మెరుగైన పోషక విలువలతో కూడిన పంటలను పండించడానికి నానోయూరియా సహాయపడుతుందన్నారు.నానో యూరియా ద్రవరూపంలో ఉండటంవల్ల, రవాణా, నిల్వచేయడం సులభతరమన్నారు. క్షేత్ర స్థాయిలో రైతులతో సమావేశం ఏర్పరచి నానో యూరియావాడకం పైన విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.పంటలకు రసాయన ఎరువులు వేస్తేనే దిగుబడులు వస్తాయన్న ఆలోచనలో రైతులు ఉన్నారని, పంటఆరోగ్యం, నాణ్యమైన ఉత్పత్తికి పచ్చిరొట్ట, సేంద్రియ, జీవన ఎరువులు ఎలా ఉపయోగపడతాయో నానో యూరియా కూడా అంతేనని అధికారులు రైతులకు వివరించాలన్నారు పంటలకు పోషకాలు అందించడంలో రసాయన ఎరువులకు ధీటుగా నానో ఎరువులు పనిచేస్తాయన్నారు. సంప్రదాయ యూరియా నత్రజని వాయువుగా మారి వాతావరణంలోకి విడుదలై పర్యావరణానికి హానిచేస్తుందని, రసాయన యూరియా అధికవాడకం వల్ల పొటాష్, పాస్పరస్ లభ్యతను తగ్గిస్తుందని, నత్రజనిని వేగంగా విడుదల చేసే సంప్రదాయ యూరియా కంటే నానో యూరియా బెటర్‌అని కలెక్టర్ తెలిపారు. సారవంతమైన నేలను కాపాడుకోడానికి నానో ఎరువుల వాడకం మంచిదని, నానో సాంకేతికపై రైతులకు వ్రార్తి అవగావ్రాన్ కల్పించాలన్నారు. అనంతరం యూరియా సరఫరా గురించి మాట్లాడుతూ జిల్లాలో సరిపడా యూరియా నిలవలు ఉన్నాయని, ప్రతీవారం దాదాపు 200నుండి 300మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని, దీనిని క్షేత్రస్థాయిలో సాఫిగా సరఫర అయ్యేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.అయిల్‌పామ్ పంటలు సాగుఅయ్యేలా అలాగే సంప్రదాయ పంటలతోపాటు రైతులు లాభదాయకమైన, మార్కెట్‌లో డిమాండ్‌లో ఉన్న ఇతర పంటలను కూడా సాగుచేసే విధంగా వ్యవసాయ అధికారులు అవగహన కల్పించాలన్నారు.ముఖ్యంగా మార్కెట్లో గిరాకీ ఉన్న పంటలు మిల్లెట్స్, వేరుశనగ, పెసర, శనగ, నువ్వులు, అల్లం తదితర పంటలకు మార్కెట్‌లో మంచి గిరాకీ కలిగి ఉన్నాయన్నారు.పండ్లతోటలు, కూరగాయల సాగుకూడా ఎంతో లాభాదయాకమని, అలాగే వాణిజ్య పంటలపైన రైతుల దృష్టి మళ్లేలా వ్యవసాయశాఖ అధికారులు క్లస్టర్ లెవల్‌లో సమావేశాలను ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, జిల్లా ఉద్యనవన శాఖ అధికారి శ్రీధర్, ఏడి ఏలు, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓలు, కొరమండల్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జెడి మల్లంపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత కుసుమ జగదీష్ జయంతి వేడుకలు

*ఆగస్టు 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ములుగు జిల్లా పరిషత్ తొలి చైర్మన్ కుసుమ జగదీష్ జయంతి సందర్భంగా జేడీ మల్లంపల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మల్లంపల్లి మండల కేంద్రంలో కేక్ కట్ చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు శ్రీనివాసు మాట్లాడుతు జగదీష్ అన్న టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవం నుండి పార్టీ కోసం, తెలంగాణ ఉద్యమంలో ఏవిందంగా కష్ట పడ్డారో కర్యకర్తలకు వివరించారు. జగదీష్ అన్న ఈ సమయంలో మనతో లేకపోవటం పార్టీకి తీరని లోటు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగదీశ్ తల్లి తండ్రులు కుసుమ సులోచన ఆదినారాయణ మల్లంపల్లి టౌన్ అధ్యక్షుడు శ్రీధర సంతోష్, మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, మాజీ సర్పంచ్ చంద్ర కుమార్, మండల యూత్ అధ్యక్షుడు మొర్రి రాజు యాదవ్,



దేవనగర్ మాజీ సర్పంచ్ బోరాల రాజేశ్వరరావు, సీనియర్ నాయకులు నారోజు హరినాథ్, ములుగు జిల్లా యూత్ అధికార ప్రతినిధి రేణికుంట్ల సురేష్, చిట్టి రెడ్డి శ్రీనివాసరెడ్డి మనోహర్ స్వామి, గణపతి, సురేష్, రమేష్, సతీష్, మధు, సందీప్, వికాస్, శంకర్, కుమార్ పాల్గొన్నారు.

## నేటి చలో బస్ భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*ఆగస్టు 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:నేడు జరిగే చలో బస్ భవన్ శాంతియుత నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని ఆర్టీసీ రిటైర్మెంట్ కార్మికులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రిటైర్మెంట్ కార్మికులు ఏడుగురితో బస్సు భవన్ కమిటీ వేశారని పట్టాభి లక్ష్మయ్య అన్నారు. ఈ కమిటీ ద్వారానే నేడు 12 గంటల నుండి 12:30 వరకు శాంతియుత నిరసన ప్రదర్శన చేసి అనంతరం బస్సు భవన్ కమిటీ ద్వారా మెమోరం సమర్పించాలని నిర్ణయించడం జరిగిందని బస్సు కమిటీ నాయకుల తరుపున పట్టాభి లక్ష్మయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున రిటైర్మెంట్ ఉద్యోగులు అధిక సంఖ్యలో శాంతియుత నిరసన లో పాల్గొని సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి యాజమాన్యానికి నిరసన తెలియజేయాలని అన్నారు.

## యువత భవిష్యత్తుపై దృష్టి పెట్టాలి

### హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్

*ఆగస్టు 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:బుధవారం ఆల్ ఫోర్స్ జూనియర్ కాలేజీలో యాంటీ డ్రగ్స్ మీద విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల/డ్రగ్ మహమ్మారి బారిన పడకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని, మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన సమస్యలు, దాని పర్యవసనాలు విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ దేశభక్తి, సామాజిక బాధ్యత కలిగి ఉండి తమ తోటి ఫ్రెండ్స్ గాని లేదా ఇతర వ్యక్తులు కానీ డ్రగ్స్ బారిన పడితే వెంటనే వారి తల్లిదండ్రులకు గాని లేదా సంబంధిత టీచర్లకు గానీ మరియు పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఎవరైనా డ్రగ్స్ అమ్ముతున్న, కొనుక్కుంటున్న లేదా తాగుతున్నరని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మన ప్రాంతం, మన ఊరు, మన పట్టణం, మన రాష్ట్రం డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఉండేటట్టు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. మన వరంగల్ కమిషనరేట్ ని డ్రగ్స్ ఫ్రీ సిటిగా చేయడంలో విద్యార్థుల పాత్ర ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థులు హనుమకొండ పోలీస్ ఏఎస్ఐ సర్వేశం, మరియు బ్లూకోల్ట్స్ సిబ్బంది మోహన్ నాయక్ జోషి, కారుణ్య, రవి లు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ

*బీబీనగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త:*

దేశంలోని యావత్ యువతకు స్ఫూర్తి దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ 81 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రాణాలర్పించిన నేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు. పారదర్శక పరిపాలన అందించడానికి సాంకేతికతను దూదించాలని ఆనాడు రాజీవ్ గాంధీ ఆలోచన చేసి కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారని, టెలికాం రంగంతో దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాల కోసం యువత పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, బీబీనగర్ మండల్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పంజాల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమ ముత్యాలు,రాళ్ల బండి వెంకటేష్, వి. సుధాకర్, రాల బండి మహేష్, సామ మల్లారెడ్డి, బుర్రి సుదర్శన్, యూత్ కాంగ్రెస్ నాయకులు పంజాల సదానంద గౌడ్, పంజాల ప్రదీప్ గౌడ్, ఎండి మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్న ప్రభుత్వం

### 8 నెలల బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలి

*ఆగస్టు 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*






గత 20 సంవత్సరాలుగా కాకతీయ మెడికల్ కాలేజీలోని మెన్స్, ఉమెన్స్ హాస్టల్ లో పనిచేస్తున్న 86 మంది కార్మికుల శ్రమను ప్రభుత్వం దోపిడీ చేస్తుందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య అన్నారు. 8 నెలల బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గత తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికుల శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 9వ రోజు సమ్మెలో భాగంగా ఏకశిలా పార్కు నుండి అదాలత్ మీదుగా కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహిస్తూ ఏకశిలా పార్కు చేరుకున్నారు. దారి పొడుగునా ప్రభుత్వం మొండి వైఖరి నశించాలి, సిఐటియు జిందాబాద్, 8నెలల బకాయి వేతనాలు చెల్లించాలి, అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ వీరయ్య మాట్లాడుతూ ప్రభుత్వము మెడికల్ కాలేజీ అధికార యంత్రాంగము బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్నారని టెండర్లు పిలిచే ముందు కార్మికుల వేతనాలు సక్రమంగా వచ్చే విధంగా నిబంధనలు ఉన్నాయా లేదా అని చూసుకోవడంలో అధికారుల నిరక్ష ్యం అడుగడుగునా కనబడుతుందని అన్నారు. సదరు కాంట్రాక్టర్ ఎనిమిది నెలల బకాయి వేతనాలను కార్మికులకు వెంటనే చెల్లించాలని, జిల్లా యంత్రాంగం చొరవ చూపించి సమ్మె విరమణకు తగు చర్యలు తీసుకోవాలని వీరయ్య డిమాండ్ చేశారు. వైద్య విద్యార్థులకు అసౌకర్యం కలుగుతుంటే కార్మికులు వేతనాల కోసం రోడ్డు ఎక్కితే జిల్లా ప్రజా ప్రతినిధులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లపెల్లి సుధాకర్, యూనియన్ నాయకులు అల్లం రమేష్, రాణి, రాజకుమారి, ఎండి అతిక్, రాము, మంద కవిత, రవి, బాబు, శశి, సుమన్, వంశీ, ప్రశాంత్, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ పార్కులో స్థానికులకు ఉపాధి కల్పించాలి

*బీబీనగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త*



:మండల పరిధిలోని రాయరావుపేట గ్రామంలో ప్రభుత్వం కేటాయించిన ఇండస్ట్రియల్ పార్కులో పరిశ్రమలు నిర్మాణం పూర్తి చేసుకొని ఉత్పత్తిని ప్రారంభించిన యాజమాన్యాలు స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ పార్కును పరిశీలించిన అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ ఉత్పత్తి ప్రారంభించిన పరిశ్రమల యాజమాన్యాలు స్థానిక రాయరావుపేటతో పాటు చుట్టూత ఉన్న గ్రామాలకు సంబంధించిన యువతకు ఉపాధి కల్పించాలని అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకొచ్చి తక్కువ వేతనాలతో పని చేయించుకుంటూ స్థానికంగా ఉన్నటువంటి యువతకు ఉపాధి కల్పించడంలో యాజమాన్యాలు అనుసరిస్తున్న మొండి వైఖరిని వీడాలని అన్నారు. వెనుకబడ్డ ఈ ప్రాంతంలో ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రాయరావుపేటలో ప్రభుత్వ భూమిని పరిశ్రమల యాజమాన్యాలకు కేటాయించిందని, అదేవిధంగా అనేక రకాలుగా సబ్సిడీలు, రాయితీలు పొందినటువంటి యాజమాన్యాలు ఇక్కడ ఉన్నటువంటి స్థానిక యువతకు ఉపాధి కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ వారు వెంటనే జోక్యం చేసుకొని నిబంధనల ప్రకారం స్థానిక పరిశ్రమలో స్థానికులకు 80 శాతం ఉపాధి అవకాశాలు కల్పించేటట్టుగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అందేటట్లు సంబంధిత కార్మిక శాఖ అధికారులు జోక్యం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు రేసు రామచంద్రారెడ్డి, చినాల స్వప్న, చినాల మమత, ఎల్లమ్మ, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కనుల విందుగా కన్నయ్య పండుగ

### కొండమడుగులో శ్రీ కృష్ణ భగవానుడి ఊరేగింపు

*బీబీనగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త:*

సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో కొండమడుగు గ్రామంలో శ్రీకృష్ణ భగవానుడి విగ్రహం ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో ప్రధాన రహదారిలో అంగరంగ వైభవంగా కోలాటాలు వేస్తూ ఊరేగింపు నిర్వహించారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక కొండమడుగు భువనగిరి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి రోజున కొండమడుగు గ్రామంలో తుమ్మల లక్ష్మి ్మ నారాయణ ఇంటి వద్ద వేదికను ఏర్పాటు చేసి స్వామి వారి విగ్రహాన్ని కొలువు తీర్చి, ప్రతిరోజు జ్ఞాన రీత్యా నిత్య పూజలు, భగవద్గీత శ్లోక పారాయణం చేసి 5వ రోజు బుధవారం శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భగవంతుడు శ్రీకృష్ణుడు మాత్రమే అందరి దైవంగా గుర్తించాలని, శ్రీకృష్ణుడు పౌర్ణమి అమావాస్యలకు మధ్య అష్టమి తిథిలో జన్మించి, జ్ఞాన అజ్ఞానములకు వారధిగా ఉన్నాడని తెలియజేసేందుకు ఊరేగింపు కార్యక్రమం చేపట్టినట్లు ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు. మనకు స్ఫూర్తినిచ్చే శ్రీకృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో విజయం సాధించవచ్చునని అన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుర్వి వేణు గౌడ్ , కాంగ్రెస్ నాయకురాలు సుర్వి తులసి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, దేవస్థానం కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజు, బిజెపి నాయకులు పాండురంగం రావణ బోయిన చంద్రకళ నారాయణ, కనక బోయిన రాజ మల్లేష్, భువనగిరి బాల నరసింహ్మ, గుండ్ల మల్లేష్, తుమ్మల సుదర్శన్, వెంకటేష్, త్రైత సిద్ధాంతం ప్రబోధా సేవ సమితి జ్ఞాన వేదిక కొండమడుగు భువనగిరి కమిటీ సభ్యులు బి. దేవేందర్ తుమ్మల లక్ష్మీ ్మనారాయణ, శంకర్ నాగరాజు లింగస్వామి లతా లలిత ధనలక్ష్మి ్మ శ్రీనాథ్ శివ రేఖ కవిత లావణ్య సాయిరాజు వాత్సవ్ తదితరులు పాల్గొన్నారు.

